తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల
పెద్దపల్లి | జగిత్యాల
కామారెడ్డి
మంగళవారం
16 సెప్టెంబర్ 2025
పేజీలు : 8

## డిమాండ్‌కు అనుగుణంగా

# స్లాట్స్ పెంచేలా చూస్తాం

○ పారదర్శకతతో పాస్ పోర్టు జారీ చేస్తున్న అధికారులకు అభినందనలు

○ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్




**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** పాస్ పోర్టు దరఖాస్తుదారుల డిమాండ్ కు అనుగుణంగా కరీంనగర్లో బుకింగ్ స్లాట్లు పెంచేలా చూస్తామని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్లో ఆధునికరించిన రీజనల్ పాస్ కోర్టు నూతన కార్యాలయాన్ని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ...

మిగతా10లో

## పెన్షన్లు మంజూరు చేయాలని ఎంఎస్పి తహశీల్దార్‌కు వినతి



**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 15, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని తహశీల్దార్ కార్యలయాన్ని ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్ ఆధ్వర్యంలో సోమవారం పెన్షన్లు మంజూరు చేయాలని, పెంచాలని తహశీల్దార్ సుజాతకు పెన్షన్ బాధితులు వినతి పత్రం సమర్పించారు. వృద్దులు, వికలాంగులు, దివ్యాంగులు తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి ఆవరణలో బైఠాయించి ప్రభుత్వం పెన్షన్లు పెంచాలని నినాదాలు చేశారు. వికలాంగుల పెన్షన్ 6 వేలు ఇవ్వాలని, ఇతర పింఛన్లు 4 వేలు ఇవ్వాలని అధికారంలోకి రాకముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అందే శామ్యూల్, పాముల గోపి, రామస్వామి, అందె చంద్రయ్య, మల్లారెడ్డి, నారాయణ, అంజవ్వ, పోశవ్వ, నర్సయ్య, దేవవ్వలు పాల్గొన్నారు.

## రాజన్న దర్శనానికి వచ్చే భక్తుల రక్షణకు

# పోలీసు శాఖ పటిష్ట చర్యలు

ఆలయ ప్రాంగణంలో సీసీ కెమెరాలు, క్యూలైన్ మేనేజ్మెంట్‌పై ప్రత్యేక దృష్టి

జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే



**వేములవాడ, (జనంసాక్షి):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైనవేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో ఆలయ భద్రత, భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాలసిన భద్రత ఏర్పాట్లపై వివిధ శాఖల సమన్వయంతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వేములవాడ ఆలయానికి వచ్చే భక్తుల భద్రతకు పోలీసు శాఖకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని,ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఆలయ ప్రాంగణంలో భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శనాన్ని పూర్తి ఏర్పాట్లు చేయాలని ఆలయాల అధికారులను ఆదేశించారు.ఆలయ ప్రాంగణం,గోపుర ద్వారాలు, క్యూలైన్‌లు, పార్కింగ్ ప్రదేశాలు, ప్రధాన వీధులలో సీసీ కెమెరాలను విస్తృతంగా అమర్చాలన్నారు. భక్తులు క్యూలైన్‌లలో ఎలాంటి ఇబ్బందులు పడకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తూ నిత్యం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని,ప్రధాన రహదారుల్లో డైవర్షన్ ప్లాన్ సిద్ధం చేసి అమలు చేయాలని సూచించారు.పార్కింగ్ ప్రాంతాల్లో ప్రత్యేక సిబ్బంది నియమించి, వాహనాలను క్రమబద్ధంగా నిలిపేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.ఈ సమావేశంలో వేములవాడ ఏ ఎస్ పి శేషాద్రి రెడ్డి , రాజన్న సిరిసిల్ల జిల్లా అదునపు ఎస్పీ చంద్రయ్య , ఆలయ ఈవో ఎల్ రమాదేవి , ఆలయ ఉద్యోగులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 19న టాస్క్ కేంద్రం వద్ద

# జాబ్ మేళా నిర్వహణ

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, సెప్టెంబర్ 15 (జనం సాక్షి)** జిల్లాలోని నిరుద్యోగ యువకులకు టెలి పెర్ఫార్మెన్స్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ లో ఉద్యోగాలు కల్పించుటకు సెప్టెంబర్ 19న శుక్రవారం రోజున ఎంపీడీవో ఆవరణలోని టాస్క్ కేంద్రం వద్ద జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. టెలి పెర్ఫార్మెన్స్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ లో కస్టమర్ సర్వీస్ అసోసియేట్ కాంటెంట్ మోడల్ అనలిస్ట్ పోస్ట్ లు ఖాళీలు ఉన్నాయని, ఈ పోస్టులకు 2022 నుంచి 2025 వరకు సంవత్సరాలలో డిగ్రీ, బీటెక్ ఉత్తీర్ణత సాధించి ఉండాలని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు సెప్టెంబర్ 19 రోజున సంబంధిత సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో పాత ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గల టాస్క్ సెంటర్ నందు నిర్వహించే జాబ్ మేళా లో హాజరు కావాలని మరిన్ని వివరాలకు 9059506807 నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆ ప్రకటనలో తెలిపారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

### బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి




**వేములవాడ, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** ఫీజు రియంబర్స్మెంట్ అందక విద్యార్థులు రోడ్లపైకి వస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతుందని టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత వల్ల సుమారుగా మూడు లక్షల మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.కాలేజీలకు రీయింబర్స్ బకాయిలు చెల్లించక పోవడం వల్ల కాలేజీలో సర్టిఫికెట్లు ఇవ్వడానికి యాజమాన్యాలు సతాయిస్తున్నారు.గత ప్రభుత్వంలో ఏనాడు కూడా కాలేజీలకు ఒక్క రూపాయి బకాయి లేకుండా ఇచ్చామని, కాంగ్రెస్ నాయకులు మాటలే తప్ప చేతలు లేవని ఆయన అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును, జీవితాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం కాలేజీలకు బకాయి ఉన్న రీఎంబర్స్ మెంట్ ను వెంటనే చెల్లించాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి డిమాండ్ చేశారు.

## ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించాలి



**మారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 (జనంసాక్షి)** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 82 దరఖాస్తులను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఆర్డీఓ వీణ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మాజీ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన




**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :** కోల్ ఇండియా ఆల్ రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కోల్‌కత్తాలో జరుగుతున్న మహా ధర్నాకు సంఘీ భావంగా సోమ వారం తెలంగాణ చౌరస్తాలో మాజీ సింగరేణి ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశా రు. పలువురు మాజీ ఉద్యోగులు మాట్లాడుతూ...కరువు భత్యంతో కూడిన 50శాతం పెన్షన్ చెల్లించాలని, పెన్షన్ తక్కువ ఉన్న వారికి కనీసం 15వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 2017 నుండి గ్రాట్యూటీ 20లక్షలు అమలు చేయాలని, హెల్త్‌కార్డులపై 8లక్షలే చెల్లిస్తున్నారని దానిని 25లక్షల వరకు పెంచాలన్నారు. అలాగే రిటైర్డు ఉద్యోగులకు మెరుగైన వైద్య సౌకర్యం కల్పించాలని యాజమాన్యాన్ని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ ఉద్యోగులు రంగశెట్టి వెంకన్న, ఎమ్. రవీందర్, పడాల యాదగిరి, రామ్ రెడ్డి, మల్లారెడ్డి, రాజానం మల్లయ్య, రాజమల్లు, జి మల్లయ్య, ఎర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అ "పూర్వ.. విద్యార్థుల" సమ్మేళనం

## 45 ఏండ్ల తరువాత కలుసుకున్న స్నేహితులు



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 15 (జనం సాక్షి) :**నిజామాబాద్ జిల్లా చందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1980 -81వ సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్బంగా సుమారు 45 సంవత్సరాల క్రితం చదువుకున్న పాఠశాలకు చేరుకొని తమ తమ పాత జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఇద్దరు గురువులను ఆత్మీయంగా సన్మానించారు. చందూర్ పాఠశాలలో చదివిన ఎంతోమంది ఉన్నత శిఖరాలు అధిరోహించారని, ప్రభుత్వ ఉపాధ్యాయులుగా, ప్రైవేటు ఉపాధ్యాయులుగా, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో రాణించారని వారు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యను అందించడం వల్లే అప్పటి విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించారని అన్నారు. ఆ కాలంలో విద్యార్థులు గురువుల పట్ల ఎంతో గౌరవం మర్యాదలతో మెదిలే వారిని ఇప్పుడున్న విద్యావ్యవస్థలో అవి కనుమరుగయ్యాయని అన్నారు. ఏదేమైనప్పటికీ 45 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులను కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు.

# రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి

## ఎమ్మార్పీఎస్ డిమాండ్ అదనపు తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 15(జనం సాక్షి):** ఎన్నికలకు ముందు సీఎం రేవంత్ రెడ్డి పెన్షన్లు పెంచుతానని ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సోమ వారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి అదనపు తహసిల్దార్ అన్నపురెడ్డి రాకేష్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సుల్తానాబాద్ మండల ఇన్చార్జి మడిపల్లి దశరథం మాట్లాడుతూ, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు,మండలంలోని వికలాంగులు వృద్ధులు చేనేత కార్మికులు బీడీ కార్మికులు ఒంటరి మహిళ డయాలసిస్,పేషెంట్స్ ఎయిడ్స్ పేషంట్స్ బోధ కాలు పెన్షన్ దారులు ఆందోళన నిర్వహించారు. పెన్షన్ల,పెంపునకు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని, రెండు వేల పెన్షన్ 4000 చేయాలని 4000 పెన్షన్ 6000 చేయాలని కండరాల క్షీణిత ఉన్నవారికి 15000 రూపాయలు పెంచి ఇస్తానని ఎన్నికల ముందు మెయిన్ పోస్టులో పెట్టారన్నారు. అంతేకాకుండా, ఆరు సంవత్సరాలుగా కొత్త పెన్షన్ కూడా అమలు చేయలేదని, అధికారంలోకి వచ్చిన వెంటనే కొత్త పెన్షన్లు పాత పెన్షన్లు పెంచి ఇస్తామని చెప్పి ఇచ్చిన మాట సర్కార్ నిలబెట్టుకోవాలి ఎమ్మార్పీఎస్ విహెచ్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మార్వోలకు వినతులు సమర్పిస్తున్నాం అందులో భాగంగా మన సుల్తానాబాద్ మండల ఎమ్మార్వో కు కూడా వినతి పత్రం అందజేయడం జరిగింది. వెంటనే ఉన్నతాధికారులు దృష్టికి మా యొక్క పరిస్థితిలను గమనించి పెన్షన్ వెంటనే అమలుచేసి పెన్షన్ పెంచి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మండలం ఇన్చార్జి దశరథం ఆధ్వర్యంలో జరుగగా, వి హెచ్ పి ఎస్ నాయకులు కన్నం రఘుపతి, ఎలుగు కుమారస్వామి మేకల రాజయ్య ,పెగడ రాజమౌళి శ్రీను సంజీవ్ కుమారస్వామి ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ ఏదుల్లా ప్రవీణ్, కనకం శంకర్ గంగారం పెన్షన్దారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సెక్టార్-3 డిస్పెన్సరీని 10పడకల ఆసుపత్రిగా మార్పించాం

## ఏఐటీయూసీ ఆర్జీ-2 బ్రాంచి కార్యదర్శి జీగురు రవీందర్



**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :** సింగరేణి సెక్టార్-3 డిస్పెన్సరీని 10పడకల ఆసుపత్రిగా మార్పించామని అలాగే హెచ్‌బీఎ1 షుగర్ పరీక్షలు చేయించుకునే సౌకర్యం కల్పించామని ఏఐటీయూసీ ఆర్జీ-2 బ్రాంచి కార్యదర్శి జీగురు రవీందర్ పేర్కొన్నారు. సోమవారం ప్రెస్ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... డిస్పెన్సరీలో మూడు పడకలు ఉంటే దాని ని 10పడకల ఆసుపత్రిగా మార్పించామని, ఫిజియో థెరఫీ, ఆదనంగా వాష్‌రూమ్ ఏర్పాటు చేయించామని తెలిపారు. తాము ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా గెలిచిన తరువాత కార్మిక వర్గానికి అనేక సమస్యలను పరిష్కరించమన్నారు. ఓసీపీ-3లో 18మంది ఈపీ ఆపరేటర్లను మణుగూరుకు బదిలీ చేస్తే తమ యూనియన్ నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, రాజ్‌కుమార్‌లు కలిసి సంస్థ డైరెక్టర్ ఎల్‌వీ సూర్యనారాయణతో మాట్లాడి 18మంది బదిలీలను రద్దు చేయించామన్నారు. 2024లో పరీక్షల్లో ఉత్తీర్ణులైన 17మంది జనరల్ మజ్దూర్‌లకు గ్రీజ్ హెల్పర్‌లకు ప్రమోషన్ ఇప్పించామని, 2015లో 62మంది జనరల్ మజ్దూర్‌లకు హెచ్‌ఈఎంఎం ప్రమోషల కోసం పరీక్ష రాయించడం జరిగిం దన్నారు. ఓసీపీ-3 కృషి భవన్ టెంపుల్ వద్ద డిస్ట్రిబ్యూషన్ పాయింట్ వద్ద ఏఐటీయూసీ కృషితో ద్విచక్రవాహనాలు పెట్టుకోవడానికి ఒక షెడ్డును నిర్మాణం, పదవీ విరమణ కార్యక్రమాల కోసం ఒక షెడ్డు నిర్మించి స్టేజీని వెడల్పు చేయించడం జరిగిందన్నారు. ఇలా 46 పనులు ఆర్జీ-2 ఏరియాలో కార్మిక వర్గానికి చేయించడం జరిగిందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు ఎల్. ప్రకాష్, కంది రాజరత్నం, బీ. అన్నారావు, మామిడి మహేందర్, ఆవుల రవి కుమార్, బుర్ర తిరుపతి, కె. కుమారస్వామి, తాళ్లపెల్లి నారాయణ, కోంగ్ర సత్యనారాయణ, మధన్‌మోహన్, ఎ.రమేష్, వి. గట్టయ్య, ఎ. శ్రీనివాస్, సంపత్ రెడ్డి, పి. కిరణ్, శంకర్, మల్లేష్, వీరాస్వామి, డి. చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి

## జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్




**జగిత్యాల బ్యూరో సెప్టెంబర్ 15 ( జనం సాక్షి)**ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్, ఆర్డీఓలతో తో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాలనుండి వచ్చే ప్రజల సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. ప్రజావాణి అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 31 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.రాజగౌడ్, జగిత్యాల, మెట్ పల్లి, ఆర్డీఓలు మధు సూధన్, శ్రీనివాస్, , వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్స్ డే , ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

## కరీంనగర్ జిల్లా టీఎన్జీవోల సంఘం నాయకులు




**కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):**భారత రత్న, మహానీయ ఇంజనీరు సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఇంజనీరింగ్ డేను పురస్కరించుకొని, అలాగే కరీంనగర్ జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం రోజు స్థానిక టీఎన్జీవోస్ సంఘ భవనంలో టీఎన్జీవోల సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మణరావు అధ్యక్షతన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం టీఎన్జీవోస్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో జరిగింది. ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, జిల్లా నాయకులు, గెజిటెడ్ అధికారుల సంఘం సభ్యులు, పలు విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీఎన్జీవోల సంఘం నాయకులు దారం శ్రీనివాస్ రెడ్డి కి పుష్పగుచ్ఛాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ఆయన పోరాటస్ఫూర్తిని కొనియాడుతూ, భవిష్యత్తులో మరింత బలంగా ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేస్తారని ఆకాంక్షించారు. అదే విధంగా విశ్వేశ్వరయ్య స్ఫూర్తితో సమాజ సేవలో మరింతగా ముందుకు సాగాలని వారు అభిప్రాయపడ్డారు. స్థానిక గర్ల్స్ జూనియర్ కాలేజీ ప్రాంగణంలో గల ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పండ్లు పంపిణీ చేయడం ద్వారా దారం శ్రీనివాస్ రెడ్డి తన జన్మదినాన్ని సేవా కార్యక్రమంగా మార్చుకున్నారు. ఈ సందర్భంలో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేసి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మణరావు, అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్, కార్యదర్శి అరవింద్ రెడ్డి, కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహ స్వామి, రాగి శ్రీనివాస్, గూడ ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హర్మీందర్ సింగ్, సందీప్ హరికృష్ణ, జిల్లా సహధ్యక్షులు రవీందర్ రెడ్డి, కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, కార్యదర్శి వెలిచాల సుమంత్ రావు, రూరల్ అధ్యక్షులు వాస్తవిక్ గౌడ్, కార్యదర్శి కోమ్మెర శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు ఇరుమల్ల శారద, రమేష్ గౌడ్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17ను తెలంగాణలో బహుజన శ్రామిక రాజ్యాధికార సాధన

## దినోత్సవంగా జరపాలి బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి : వడ్ల సాయికృష్ణ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 (జనం సాక్షి)**నాలుగు వేల మంది బహుజన శ్రామిక కమ్యూనిస్టు గెరిల్లా యోధుల బలిదానాలతో నిజాం రజాకార్లను, విసునూరు దేశ్ ముఖ్ రాంచంద్రారెడ్డి లాంటి అధిపత్య హంత గుండాల వ్యతిరేకంగా మరోవైపు నెహ్రూ, పటేల్ సైన్యాలచే హత్యలు చేయబడి తెలంగాణ సాయుధ పోరాట యోధుల నుసెప్టెంబర్ 17ను తెలంగాణలో బహుజన శ్రామిక ప్రజాస్వామ్య ప్రత్యామ్నాయ,రాజ్యాధికారం దినోత్సవంగా జరపాలని బహుజన లెఫ్ట్ పార్టీ బహుజన కమ్యూనిస్టు బిఎల్ పి రాష్ట్ర సహాయ కార్యదర్శి వడ్ల సాయి కృష్ణ తెలంగాణ ప్రజలకు పిలుపునిచ్చారు ఈరోజు కామారెడ్డి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన శ్రామిక కమ్యూనిస్టు గెరిల్లా యోధుల బలిదానాలను హిందూ, ముస్లిం పోరాటంగా చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తున్న బిజెపి విధానాన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మత మైనారిటీలు, అగ్రకులపేదలైన బహుజనులు తిప్పికొట్టాలని విజ్ఞప్తి చేశారు.ప్రపంచ విప్లవాల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిన తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర ఒకటని చెప్పడంలో ఎలాంటి సందేహం లెదన్నారు. 1946 జులై 4న 19 సంవత్సరాల నవ యువకుడు దొడ్డి కొమురయ్య యాదవ్ వెచ్చని నెత్తుటి విత్తనంతో మొలకెత్తి బహుజన బక్క కులాల స్వయం గౌరవ సాయుధ ప్రతిఘటన పోరాటంతో నీ బాంచన్ దొర నీ కాల్మొక్త అంటూ దీనంగా వంగి వంగి దండాలు పెట్టిన బహుజన శ్రామిక జాతుల ప్రజలచే బందూకులను చేతపట్టించిన ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ, నిజాం నవాబు, వాడి తొత్తులు ఆధిపత్య దోపిడి కులాలైన పటేల్, పట్వారీ,దేశ్ ముఖ్ లను తెలంగాణ పల్లెల నుండి తరిమి కొట్టిన సామ్యవాదపు సమర నినాదం ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ ఎర్రజెండా ఆధ్వర్యంలో జరిగిన మహత్తరమైన తెలంగాణ బహుజన శ్రామిక జాతుల స్వయం సాయుధ ప్రతిఘటన పోరాటాన్ని తెలంగాణలో బహుజన శ్రామిక రాజ్యాధికార సాధన లక్ష్యంగా ఉద్యమించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా బహుజన మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గంగమని, జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల స్వప్న,, బి డి ఎస్ ఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు చౌకి ప్రసాద్, బి ఎల్ పి పార్టీ కామారెడ్డి జిల్లా కమిటీ సభ్యుడు గురుమూర్తి లు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కుంటుపడ్డ విద్యా వ్యవస్థ

## ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘ నాయకుల ధర్నా



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 15 (జనం సాక్షి)** :రాష్ట్రంలో విద్యా వ్యవస్థ కుంటుపడ్డదని, ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న స్కూల్ రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో సోమవారం ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 18 నెలలు గడుస్తున్న ఇంతవరకు పేద విద్యార్థులకు అందాల్సిన స్కాలర్షిప్లు, స్కూల్ మెంబర్స్ నిధులు విడుదల చేయకపోవడం వల్ల పేద విద్యార్థులు మధ్యలోనే వారి చదువును ఆపాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఇది ఇలా ఉండగా అధికార పార్టీ ఎమ్మెల్యేల ఇండ్ల ముట్టడిని చేపట్టనున్నారని పిలుపుమేరకు పోలీసులు నిజామాబాద్ నగరంలోని బోధన్ ఎమ్మెల్యే నివాసం వద్ద, కంటేశ్వర్ బైపాస్ లోని రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఇంటి వద్ద, అదేవిధంగా టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఇంటి వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమం ఉధృతమే

## సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 15 (జనం సాక్షి)** :అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా మంత్రులకు విన్నవించు కుందామని రాష్ట్ర కమిటీ ఇచ్చినటువంటి పిలుపును జయప్రదం చేయటం కోసం అంగన్వాడీ ఉద్యోగులు సన్నద్ధమైతే ఉద్యమాన్ని అణచివేయడం కోసం ప్రభుత్వం పోలీసులతో ఆదివారం రాత్రి నుండే సిఐటియు నాయకులను, అంగన్వాడీ నాయకులను కార్యకర్తలను అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో నిర్భందించటాన్ని ఉద్యమాన్ని ఉధృతం చేయూడమేనని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు విమర్శించారు. ఈ నిర్బంధం ద్వారా ఉద్యమాన్ని అణచాలనుకోవటం అవివేకమని గత ప్రభుత్వాలు ఇదే పద్ధతుల్లో ఉద్యమాలను పోలీసుల ద్వారా అనుచాలని చూసి ఏ రకంగా ప్రజా తిరస్కారానికి గురయ్యారో అందరికీ తెలిసిందే అని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదే పద్ధతుల్లో ఆలోచించటం సరైంది కాదని తెలిపారు. ఒకవైపు ప్రజాస్వామ్య పరిరక్షణ అని చెప్తూనే మరొకవైపు ప్రజాస్వామ్య బద్ధంగా పోరాడకుండా పోలీసుల చేత బలవంతంగా అరెస్టులు చేయటం ఏ విధంగా ప్రజాస్వామ్య పరిరక్షణ అవుతుందో ఆలోచించాలని అన్నారు. ఉదయం నాలుగు గంటల నుండి తనను గృహ నిర్బంధంలో ఉంచటంతో పాటు. బోధనలో సిఐటియు నాయకులు శంకర్ గౌడ్ వేషాల గంగాధర్, నవీపేట్ లో సిఐటియు నాయకులు నాయక్ వాడి శ్రీనివాస్, జిల్లా కేంద్రంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్లను అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో నిర్భందించడాన్ని అయన తీవ్రంగా ఖండించారు. అదేవిధంగా అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కైది దేవగంగు జిల్లా నాయకులు మంగాదేవి, గోదావరి, కరుణ, లక్ష్మీ తదితరులతో పాటు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో అంగన్వాడీ టీచర్లను అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో ఉంచారని. ఇన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వెంటనే అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా తన ధోరణిని మార్చుకొని అంగన్వాడీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు జరపాలని. వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని ఆయన అన్నారు. లేనియెడల వారి ఆందోళన మరింత ఉధృతంగా కొనసాగుతుందని తెలిపారు.

# ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి

## నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబ ర్ 15 (జనం సాక్షి)** :ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్య తనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే స్పందించి, పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృషాణ్ణరెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమా వేశ మందిరంలో సోమవారం నిర్వ హించిన ప్రజావాణి కార్యక్రమానికి 115 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, మెప్మా పీడీ రాజేందర్, బోధన్ ఏసీపీ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి.."పండుటాకులు"



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 15 (జనం సాక్షి)** :నిజామాబాద్ జిల్లా నవిపేట మండలం మద్దెపల్లి గ్రామానికి చెందిన కేతావత్ బాబు పింఛన్ కోసం తన భార్య సహాయంతో సోమవారం కలెక్టరేట్లోని ప్రజావాణికి వచ్చి జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి వినతి పత్రం అందించారు. తాను గత పదేళ్లుగా పక్షవాతం వ్యాధితో పింఛన్ కోసం తిరుగుతున్నానని కానీ పింఛన్ రాకపోవడంతో తమ జీవనం రోజురోజుకు దీనంగా మారుతోందని, తన భార్య కూలి పని చేస్తే తప్ప వేరే ఆధారం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో పదేళ్లు పింఛన్ కోసం తిరిగిన ఒక్క రూపాయి రాలేదని, కనీసం స్లాట్ బుక్ కూడా చేసుకోలేరని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్లాట్ బుక్ అయినా గాని, పింఛన్ ఇవ్వడంలో అధికారులు జాప్యంగా వ్యవహరిస్తున్నారని కనీసం మీరైనా పట్టించుకొని తనకు పింఛన్ వచ్చేలా చూడాలని జిల్లా కలెక్టర్ ను ఆయన ప్రాధేయపడ్డారు.

# యూరియా కోసం రైతులపాట్లు



**ముత్తారం సెప్టెంబర్ 15(జనంసాక్షి)** యూరియా బస్తాల కోసం రైతులకు తిప్పలు తప్పడం లేదు.పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ వద్ద సోమవారం యూరియా క్యూ పద్ధతిలో కార్యాలయం వద్ద బస్తాలను పంపిణీ చేశారు.యూరియా బస్తాల కోసం వందల మందికి పైగా తెల్లవారుజాము నుంచి క్యూ కట్టారు. వరుసలో నిలబడినప్పటికీ రైతులందరికీ సరిపోయే బస్తాలు దొరకకపోవడంతో రైతుల నిరాశతో వెనుదిరిగారు.రాష్ట్రంలో యూరియా కొరత లేదని నాయకులు చెపుతున్నప్పటికి,క్షేత్ర స్థాయిలో రైతుల కష్టాలు తీరడం లేదు. ఇందుకు యూరియా కోసం రైతులు క్యూ కట్టడమే సజీవ సాక్ష్యం. రైతులకు అందుబాటులో ఉన్న బస్తాలలో సగానికి పైన మందికి కూడా యూరియా దక్కలేదు.అధికారులు పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.గంటల తరబడి వేచి చూసిన రైతులు యూరియా దొరకదని తెలిసి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు ప్రభుత్వంపై ఆవేదనను వెళ్లగక్కారు. యూరియా అందుబాటులో లేక పంటల సాగుకు తాము ఇబ్బందులు పడుతుంటే,కొరత లేదని ప్రభుత్వం, నాయకులు చెప్పడంపై రైతులు మండి పడ్డారు.ప్రభుత్వం సరైన ప్రణాళికతో యూరియాను అందుబాటులో ఉంచడంలో విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి యూరియాను రైతులకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు.యూరియా లేక తమ పంటలు దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితులను ప్రభుత్వం గుర్తించి,తగిన చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం దివ్యాంగుల పెన్షన్ పెంచాలి

## మంథని చందు మాదిగ

**ముత్తారం సెప్టెంబర్ 15(జనంసాక్షి)** ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం దివ్యాంగుల పెన్షన్ పెంచాలని పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండల ఎంఆర్పీఎస్,ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు మంథని చందు మాదిగ అన్నారు.పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సోమవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి తహసీల్దార్కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు దివ్యాంగులకు రూ.4 వేల నుండి 6వేలకు,వృద్ధులకు,బీడీ కార్మికులకు,వితంతు మహిళలకు పింఛన్లు 2 వేల నుండి 4 వేలకు పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మాట ఇచ్చి తప్పవద్దన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు కాసిపేట మధునయ్య, దివ్యాంగుల నాయకులు ఎర్రం రవి,కుంజ రవి తోపాటు దివ్యంగులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ఏలాంటి షరతులు లేకుండా పెండింగ్లో ఉన్న ఫీజు బకాయిలను మొత్తం విడుదల చేయాలి




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 (జనం సాక్షి)**ఎలాంటి షరతులు లేకుండా పెండింగ్లో ఉన్న పీజు బకాయిలను మొత్తం విడుదల చేయాలని, కళాశాలల బందుకు భారతీయ విద్యార్థి మోర్చా పూర్తి మద్దతు తెలుపుతుందని,జిల్లాకు రావాల్సిన 70 కోట్లు విడుదల చేయాలి బకాయిలు విడుదల చేయకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గుణపాఠం తప్పదని,భారతీయ విద్యార్థి మోర్చ రాష్ట్ర కార్యదర్శి వియం విఠల్ డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ ఎలాంటి షరతులు లేకుండా విడుదల చేయాలని భారతీయ విద్యార్థి మోర్చ తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుంది.రాష్ట్ర వ్యాప్తంగా ఇంజనీరింగ్, డిగ్రీ, పీజీ కలశాలల బంద్ కు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నాము.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వియం విఠల్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం తో చాలా మంది విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని, ప్రయివేట్ విద్యా సంస్థలు బకాయిలు పెండింగులో ఉండడం వలన జీతాలు రెంట్లు ఇవ్వలేక పోతున్నారు.ఒక్క పక్క విద్యార్థులకు కూడా సర్టిఫికెట్ ఇవ్వడం లేదు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఈ ప్రభుత్వం లో రావాల్సిన 3500 కోట్లు విడుదల కూడా చేయలేరు. ప్రభుత్వా నికి చిత్తశుద్ధి ఉంటే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్ ఎలాంటి షరతులు లేకుండా వెంటనే విడుదల చేయాలని హెచ్చరించారు. విద్యార్థులు భవిష్యత్తుని దృష్టిలో ఉంచుకొని వారికి న్యాయం చేయాలని అన్నారు. లేని యెడల విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని మంత్రులు ఎమ్మెల్యే ల ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యశ్వంత్, అర్బాస్ ఖాన్, ఇంచార్జ్ పెరుమాండ్ల బుల్లెట్, శంకర్ తదిత రులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాల నిర్మూలనలో భాగస్వామ్యం కావాలి టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 (జనం సాక్షి)**బాల్య వివాహాల రహిత ప్రపంచాన్ని రూపుదిద్దుదాంబాల్య వివాహాలు నిర్వహించమని ప్రతిజ్ఞ చేసిన పాస్టర్లుటీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డికామారెడ్డి బాల్యవివాహాల నిర్మూలనలో భాగస్వామ్యం కావాలని టీపీసీసీ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.సోమవారం సాధన సంస్థ జిల్లా కోఆర్డినేటర్ సుంకరి గిరిజతో బాల్య వివాహాల నిర్మూలన ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.ప్రపంచవ్యాప్తంగా. 39 దేశాల్లో బాల్య వివాహాల నిర్మూలన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చేపట్టడం హర్షణీయం అన్నారు. జిల్లాలో అత్యధికంగా బాల్యవివాహాలు నమోదు అవుతున్నాయని, నిర్మూలించేందుకు కృషి చేయాలని కోరారు. బాల్య వివాహాలను రూపుమాపేందుకు చర్చి పాస్టర్లు, పురోహితులు, ఖాజీలు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో, తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ,తాజా మాజీ పట్టణ కౌన్సిలర్లు,యూత్ సభ్యులు సంస్థ ప్రతినిధులు జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి



**వీణవంక సెప్టెంబర్ 15 (జనం సాక్షి)** వీణవంక మండలంలోని చల్లూర్ గ్రామానికి చెందిన ఎండి అఖిల్ పాషా14 తేదీ నిన్న ఆదివారం రోజున గుండెపోటుతో మృతి చెందగా.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న మల్లారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి మృతి చెందిన అఖిల్ భౌతిక గాయాన్ని పరమార్శించి కుటుంబాన్ని ప్రగాఢ సానుభూతిని తెలియజేసి మృతుడి కుమారునికి 5000/- రూపాయల ఆర్థిక సహాయం అందించినారు.వారి వెంట వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు నల్ల కొండాల్ రెడ్డి,వీణవంక మండల ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు పల్లెర్ల కిరణ్ గుప్తా, చల్లూర్ మాజీ ఎంపీటీసీ ఎలవేని సరిత- మల్లయ్య, ముదిగంటి విద్యా సాగర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు సోహెల్,బండారి అనిల్ తోపాటు కుటుంబ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ముందే ముసుగు తొలగిస్తారా



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం పెంచికల్ పేట లో ఏర్పాటుచేసిన భారత రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణకు ముందే దొంగలు, బందిపోటుల్ల వచ్చి రాత్రికి రాత్రి ముసుగుదీసి దండాలు వేసి అవమానించిన వారిపై పోలీసులు వెంటనే చర్యలు తీసుకోవాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు డిమాండ్ చేశారు. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి అవమానం చేసేలా వ్యవహరించిన తీరు చాలా బాధాకరమన్నారు. భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పుణ్యఫ లంగా అన్ని వర్గాల వారికి రాజ్యాంగ హక్కులు లభించాయని అలాంటిమహనీయుడి విగ్రహ ఏర్పాటుకు అధికార బలముతో అవమానం చేసేలా తన అనుచర గనంతో వ్యవహరింపు తీరు సభ్య సమాజం సిగ్గుచేటుగా భావిస్తుందని మండిపడ్డారు. పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని పెంచికల్ పేట్ గ్రామంలో సోమవారం పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్, దళిత సంఘం నాయకుడు ఇరుగురాల కిష్టయ్య ల ఆధ్వర్యంలో సంయుక్తంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తో కలిసి పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభ వేదికపై ఆయన మాట్లాడారు.జాతి నిర్మాణంలో.. సామాజిక చైతన్యంలో.. మహత్తర కార్యక్రమాల్లో.. విప్లవాత్మకమైన రచనల్లో.. ఇలా ఎన్నో సామాజిక సమాజపరంగా మేలు చేసే కార్యక్రమాలు చేపట్టిన మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేసే ప్రతి సందర్భంలో అవంతరాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. ఇకపై మరో మారు మహనీయుల విగ్రహాల ఏర్పాటులో అవంతరాలు సృష్టిస్తే సహించేది లేదని హెచ్చరించారు. రాబోయేది తమ ప్రభుత్వమేనని ఇప్పటికే ప్రజలు నిర్ధారించుకు న్నారన్నారు. తాము అధికారంలోకి వచ్చాక మంథని నియోజకవర్గంలోని శ్రీపాద రావు విగ్రహాల స్థానాల్లో మహనీయుడు అంబేద్కర్ విగ్రహాలు నెలకొల్పి తీరుతామని హెచ్చరించారు. కమాన్ పూర్ మండలంలోని పెంచికల్ పేట్ గ్రామంలో రాజ్యాంగ రచయిత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు చేయడానికి నీ అనుచరుగనముతో అధికార బలముతో ఎంతో ఇబ్బందులకు గురిచేయడం అహంకార పూర్వానికి నిదర్శనం అన్నారు. మంథని నియోజకవర్గంలో మీ తండ్రి విగ్రహాల వద్దకు వెళ్లి ముసుగు తీసేవారు ఎవరైనా ఉన్నారా..? అని ప్రశ్నించారు. కమాన్ పూర్ మండలంలోని పెంచికల్ పేట గ్రామంలో విగ్రహ ఏర్పాటులో ఇలాంటి బాధ్యత లేని చిల్లర మూకలు నిన్న రాత్రి అక్రమంగా ముసుగు తొలగించి దండలు వేసి విగ్రహాన్ని ఆవిష్కరించినట్లు ప్రచారం చేసుకున్న ఆ దుండగులపై రాజ్యాంగం ,చట్టంతో పని చేస్తున్న పోలీస్ అధికారులు కేసు నమోదు చేసి రాజ్యాంగ పరిరక్షణకు తాము బద్దులమైనదని నిరూపిం చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అధికారంలో ఉన్న నాయకులకు అడుగులకు మడుగులొత్తుతే.. ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెంచికల్ పేట్ గ్రామ మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, బీఆర్ ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ శంకర్, వివిధ సంఘాల నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ అమలులో పాలకుల కుట్ర

### రోస్టర్ విధానం వల్ల మాలలకు అన్యాయం

### మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్



**పెద్దపల్లి సెప్టెంబర్ 15 (జనం సాక్షి)**ఎస్సీ వర్గీకరణ అమలులో పాలకుల కుట్ర ఆగలేదని, దీంతో మాలలకు అన్యాయం జరిగిందని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ అన్నారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో మాల మహా నాడు జిల్లా అధ్యక్షుడు మద్దెల నర్సయ్య అధ్యక్షతన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పాలకుల గెలుపు కోసం పాటు పడితే ఏప్రిల్ 18 న ముఖ్యమంత్రి జీఓ ఇచ్చి అన్యాయం చేశారని అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి మాలలు వ్యతిరేకం కాదని, సామాజిక న్యాయం జరగటం లేదని విమర్శించారు. రోస్టర్ విధానం వల్ల శాతవాహన యూనివర్సిటీలో 33 గెస్ట్ లెక్చరర్ పోస్టులు భర్తీలో ఒక్కరికి కూడా పోస్ట్ రాలేదని గుర్తు చేశారు. రోస్టర్ విధానంతో పిల్లల భవిష్యత్తు నాశనం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధానం వల్ల 22 స్థానంలో మాలలు ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం రోస్టర్ విధానంపై చర్చించి సవరణ చేయాలని డిమాండ్ చేశారు. మన హక్కుల కోసం ప్రజలకు వివరించి పోరాటంలో భాగస్వాములు చేయాలని నాయకులకు పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ చట్టాలు పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. నవంబర్ 26 ఛలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, ఉపాధ్యక్షులు ఆశాది పురుషోత్తం, నాయకులు ఎలుక దేవయ్య, జైభీమ్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు కట్టెకోల మధు, నాయకులు మాదాసి చందు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తులపై దాడికి దిగిన హిజ్రాలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 (జనంసాక్షి)** వే ములవాడ రాజన్న ఆలయం వద్ద మితి మీరిన హిజ్రాలు పోకడలు .సోమ వారం రాజన్న దర్శనానికి వచ్చిన భక్తులపై హిజ్రాలు దాడికి దిగారు. స్వామి వారి దర్శనం చేసుకొని బయటకు వెళ్తున్న క్రమంలో హిజ్రాలు గుంపు లు గుంపులుగా ఉంటూ వారి వద్ద డబ్బులు వసూలు చేస్తుం టారు. వారు అడిగిన డబ్బులు ఇవ్వలేదని కోపంతో కొట్టారని భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో హిజ్రాలు శ్రీ రామనవమికి వచ్చేవారు. గత రెండు సంవత్సరాల నుండి సుమారుగా 50 మంది హిజ్రాలు మూడు బ్యాచ్లుగా మారి ఆలయం మెట్ల వద్ద, ధర్మగుండం, ఆలయ వెనుక భాగంలో భక్తుల వద్ద డబ్బులు అడుక్కోవడం అలవాటుగా మారింది .గతంలోనూ అనేకసార్లు భక్తులపై దాడి చేసినట్లుగా ఇప్పటికైనా ఆల య అధికారులు, పోలీసులుఈహిజ్రాలు ఆగడాలుఆపాలని భక్తులు కోరుతున్నారు.

## రిజర్వేషన్లను తాకితే లంబాడీల సత్తా చూపిస్తాం పోచారం శ్రీనివాస్ జాదవ్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 (జనం సాక్షి)**బంజారాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని కొంతమంది ఆదివాసి నాయకులు సుప్రీం కోర్టులో పిటిషన్ వేయడం సరికాదని కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండల పోచా రం గ్రామ యువ నాయకుడు పోచారం శ్రీనివాస్ జాదవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల మధ్య తగాదాలు పెట్టి దుష్ప్రచారం చెయ్యవద్దని హెచ్చరించారు. లంబాడీలు ఐక్యంగా హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.

## సుల్తానాబాద్ మున్సిపాలిటిలో బిజెపి సేవాపక్వాడా అభియాన్ కార్యశాల



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 15(జనం సాక్షి):**భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు అధ్యక్షతన, బిజెపి సేవా పక్వాడా పెద్దపల్లి జిల్లా కో కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, పట్టణ కన్వీనర్ ఎగోలపు సదయ్య గౌడ్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మున్సిపాలిటీలోని వైశ్యభవన్ లో సేవా పక్వాడా అభియాన్ కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈసందర్భముగా భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మ దినాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 17నుండి అక్టోబర్ 2వరకు సేవా పక్వాడ అభియాన్ అను నినాదంతో సేవే లక్ష్యంగా వివిధ సేవ కార్యక్రమాలను నిర్దేశించడం జరిగింది. సుల్తానాబాద్ మున్సిపాలిటీలో 17న రక్తదాన శిబిరం 18న ప్రతి బూత్ లో స్వచ్ఛ భారత్, 25న అన్ని బూత్ లలో మొక్కలు నాటడం 2న గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రీ చిత్రాలకు పుష్పాంజలి వంటి కార్యక్రమాలు విజయవంతం చేయాలని సేవా పక్వాడా అభియాన్ కార్యశాల జిల్లా కో కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, పట్టణ ప్రభారి కడారి అశోక్ రావు గాపట్టణ కన్వీనర్ ఎగోలపు సదయ్య గౌడ్ వివరించారు. ఈకార్యక్రమంలో సేవాపక్వాడా అభియాన్ పట్టణ కోకన్వీనర్ లు చిట్టవేణి సదయ్య, వల్స సాయికిరణ్, బిజెపి మాజీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు లంక శంకర్, బిజెపి జిల్లా కార్యదర్శి వేగోలపు శ్రీనివాస్ గౌడ్, మాజీ పట్టణ అధ్యక్షులు ఎల్లంకి రాజన్న, ఉపాధ్యక్షులు గజభింకర్ పవన్, ఎనగందుల సతీష్, బూసారపు సంపత్, పల్లె తిరుపతి, ప్రధాన కార్యదర్శులు కందునూరి కుమార్, గుడ్ల వెంకటేష్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు శ్రీగిరి సుధాకర్, కోశాధికారి రామిడి రవీందర్, కార్యదర్శి వేముల శ్రీనివాస్, కొత్తిరెడ్డి అరవింద్ రెడ్డి, కావేటి లచ్చన్న, పోచంపల్లి ఈశ్వర్, బత్తుల చెందు, కోయాల్కర్ నాగరాజు, దేశెట్టి సాయి, అమిరిశెట్టి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఈ యూరియా కొరత ఎవరి పాపం




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 (జనం సాక్షి)** ప్రతి సంవత్సరం ఏ రాష్ట్రా నికి ఎంత ఎరువులు కావాలో ఆ రాష్ట్ర ప్రభుత్వాలు పంట సాగు వివరాల ఆధార ంగా, కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తాయి. దీని ఆధారంగా కేంద్ర ప్రభుత్వం మన దేశంలో ఎంత తయారు అవుతుంది, మిగతా అవసరమయ్యే ఎరు వులు వేరే దేశాల నుండి ఎప్పుడు, ఎంత దిగుమతి చేసుకోవాలి అనే ప్రణాళికలు తయారు చెయ్యాలి.సాధారణంగా మన దేశం 40 శాతం యూరియా చైనా, ఒమెన్ మరియు ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకుంటుంది. మన మోదీ ప్రభుత్వం ఈ ఎరువులను తెప్పించడంలో విఫలం అయ్యారు.మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా పేరుతో ఉదరగొడుతున్న కేంద్ర ప్రభుత్వం దేశీయ స్థాయిలో తయారీని ప్రోత్సహించకపోగా, యూరియా తయారు చేసే కంపెనీలకు సబ్సిడీ డబ్బులు సమయానికి ఇవ్వకపోవడం వల్ల వారు యూరియా ఉత్పత్తి తగ్గించారు.మన రాష్ట్రంలో ఉన్న రామగుండం ఎరువుల కర్మాగారం కేంద్ర ప్రభుత్వం అధీనంలో ఉంటుంది. ఈ మోడీ ప్రభుత్వం మీద మీద మొక్కుబడిగా రిపేర్ చెయ్యడం వల్ల ఒక నెల నడిస్తే రెండు నెలలు మెయింటేన్స్ వస్తుంది. దీనివల్ల ఈ కర్మాగారం ఉత్పత్తి సామర్థ్యం చాలా తగ్గింది.మన రాష్ట్ర బిజేపీ 6 ఎంపీ లు, ఇద్దరూ కేంద్ర మంత్రులు మన రాష్ట్ర ఎరువుల అవసరాలు ఎంత, మన రాష్ట్రంలో తయారీ ఎంత, బయట నుండి ఎంత కావాలి అనే కనీస అవగాహన లేదు.ఈ సంగతి ఇట్ల ఉంటే, ఇదే మోడీ ప్రభుత్వం లో తెలంగాణ ముఖ్యమంత్రిగా ఉన్నపుడు, వ్యవసాయం పట్ల ఉన్న అవగాహన, రైతులు పట్ల ప్రేమ, ఏ పంటలకు, ఎంతెంత ఎరువులు వేయాలి అనే విషయ పరిజ్ఞానం ఉంది కావున, అధికారులతో ముందస్తు సమీక్షలు జరిపి దేశంమొత్తం డిమాండ్ లేని సమయంలో అనగా మార్చి, ఏప్రిల్, మే నెలల్లో ఎరువులను తెచ్చి గ్రామాలలో నిలువ చేశారు. దీనివల్ల రైతులు ఎటువంటి బాధబంది లేకుండా వ్యవసాయం చేశారు, మంచి దిగుబడులు తీశారు రాష్ట్రాన్ని దేశంలో ప్రథమ స్థానంలో ఉంచారు.కానీ ప్రస్తుతం ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారులతో ముందస్తు సమీక్షలు నిర్వహించకపోగా ఎలాంటి ఉసెత్తకుండా మౌనంగా ఉండడం వెనుక ఆంతర్యం ఏంటి అనేది ప్రశ్నిస్తున్నారు.

## వీణవంక తహసీల్దార్ కార్యాలయం మహాధర్నా ముట్టడి

### ఎమ్మార్పీఎస్ నాయకులు




**వీణవంక సెప్టెంబర్15(జనం సాక్షి)** వీణవంక మండల ఇంచార్జి దేవునూరి రవీందర్ మాదిగ ఆధ్వర్యంలో వికలాంగులవృద్ధులు వితంతువుల చేయూత పెన్షన్ లబ్ధిదారులు,కొత్త పెన్షన్ దారులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట మహాధర్నా నిరసన తెలిపారు.సోమవారం వీణవంకమండల కేంద్రంలో వాడ వడా ప్రతి వార్డు నుండి లబ్ధిదారులు మహాధర్నకు రావడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేముందు వృద్ధులకు వితంతువులకు 2000 నుండి 4000 వరకు,వికలాంగులకు 4000 నుండి 6000 వరకు పెన్షన్లు పెంచి ఇస్తామని మాట ఇచ్చి రెండు సంవత్సరాలు గడిచిన ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా దాటి వేసే ప్రయత్నం చేస్తున్నారని రాబోయే స్థానిక ఎన్నికలల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని వారన్నారు.ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి రమేష్ మాదిగా,విహెచ్పిఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ సంపత్ విహెచ్పిఎస్ వీణవంక మండల ఇంచార్జ్ మొరే అరుణ్ కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కండె మహేందర్,మండల సీనియర్నాయకులు మారాముల్లా ప్రభు సీనియర్ నాయకులు దసరాపు అశోక్ మాదిగ,ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు మాజీ జెడ్పిటిసిదసరాపు ప్రభాకర్,వీణవంక వికలాంగులు వృద్ధులు వితంతువులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, సెప్టెంబర్ 15 (జనం సాక్షి)**అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.సుల్తానాబాద్ మండలం రెబ్బల్ దేవ్ పల్లి గ్రామానికి చెందిన తాండ్ర శంకర్ తన భూమిలో వేసిన సీసీ రోడ్డు బిల్లు అడ్డుకున్న అధికారుల పై చర్యలు తీసుకుంటూ, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఈఈ పంచాయతీరాజ్ కు రాస్తూ విచారణ చేసి రిపోర్ట్ సమర్పించాలని కలెక్టర్ సూచించారు ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన గట్టు భూమయ్య తన భూమిని ఇసుక రీచ్ లేదు కు కాంట్రాక్టర్ రెండు సంవత్సరాల అగ్రిమెంట్ పై తీసుకున్నారని, గడువు ముగిసిందని ప్రస్తుతం తన భూమిలో రెండు వందల లారీల ఇసుక నిల్వ ఉందని, భూమి కౌలు ఇవ్వడం లేదని, తన సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఏడి మైన్స్ కు రాస్తూ అవసరమైన చర్యలు వెంటనే తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన సైదం మహేష్ సర్వే నెంబర్ 42 లో గల 20 గుంటల భూమికి అసైన్మెంట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అర్హతను పరిశీలించి నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు. ఓదెల మండల కేంద్రానికి చెందిన నాగపురి రవి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 1034 లో గల నాలుగు ఎకరాలు 20 గుంటల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని సాగు చేస్తున్నారని వీరిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేయగా తహసిల్దార్ ఓదెల కు రాస్తూ విచారించి వెంటనే చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాన్ని మూసివేస్తారన్న ప్రచారంపై అధికారులు స్పష్టతను ఇవ్వాలి

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 (జనంసాక్షి )**వేములవాడ రాజన్న ఆలయాన్ని మూసివేస్తారన్న ప్రచారంపై అధికారులు స్పష్టతను ఇవ్వాలని బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ అన్నారు.సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజన్న ఆలయ అభివృద్ధిపై గత కొద్ది రోజుల క్రితం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారని,ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం,దేవాదాయ శాఖ అధికారులు రాజన్న ఆలయ మూసివేతపై స్పష్టమైన ప్రకటన చేయలేదన్నారు.ఇప్పటికే దసరా తర్వాత మూసివేస్తారన్న ప్రచారం జరుగుతుందనీ,ఆలయాన్ని ఎన్ని మాసాల సమయంలో పూర్తి చేస్తారో కూడా భక్తులకు, ప్రజలకు స్పష్టత నివ్వాలన్నారు.ఆలయం మీద ఆధారపడి పరోక్షంగా 4 వేల కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నా యన్నారు .ఆలయ అభివృద్ధిలో భాగంగా ఎక్కడికక్కడ అన్నిటిని కూల్చివేసి నాలుగు ఐదు సంవత్సరాల సమయం తీసుకుంటే ప్రజలు రోడ్డు మీద పడే అవకాశం ఉందన్నారు.రాజన్న ఆలయ అభివృద్ధిలో భాగంగా దర్గా తొలగింపుపై ఇప్పటివరకు అధికారులు ఏమీ మాట్లాడడం లేదన్నారు. దేవతామూర్తుల విగ్రహాలను తీసి దర్గాను తీయమంటే మాత్రం తాము ఊరుకోబోమని ఆయన హెచ్చరించారు.తాము ఆలయ అభివృద్ధికి వ్యతిరేకం కాదని, చేస్తున్న అభివృద్ధిపై స్పష్టమైన కాలపరిమితి ప్రజలకు తెలియజేయాలన్నారు. ఆయన వెంట భాజపా పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ భాజపా నాయకులు పాల్గొన్నారు.



## గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో నల్ల బ్యాడ్జీలతో నిరసన




**పెద్దపల్లి సెప్టెంబర్ 15 (జనం సాక్షి)** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో యాజమాన్యం, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు సోమవారం నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు రావలసిన ఫీస్ రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు రాకపోవడం వల్ల ఇటు యాజమాన్యం మరియు విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకో కపోవడం లేదని వల్ల డిగ్రీ కళాశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు సకాలంలో జీతాలు చెల్లించలేక యాజమాన్యాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.అదే విధంగా విద్యార్థులు వాళ్ళ పరీక్ష ఫీజులు, బుక్స్ ఇతర ఖర్చులకు అనేక సమస్యలు ఎదుర్కొంటు న్నారు.14/09/2025 ఆదివారం స్కాలర్షిప్ విషయంలో ప్రభుత్వం తో జరిగిన చర్చలు విఫలం కావడం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో నిరవధిక బంద్ పాటిస్తామని సూచించారు. గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాల యాజమాన్యం మరియు సిబ్బంది, విద్యార్థులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసనలు తెలియజేశారు....

# వృత్తి శిక్షణ కోర్సుల్లో 30 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం



**గోదావరిఖని, జనంసాక్షి :**సింగరేణి సేవా సమితి, రామ గుండం ఏరియా.1 ఆధ్వర్యంలో సామాజిక భాద్యత స్వయం ఉపాధి కల్పనలో బాగముగా నిరుద్యోగ యువతులకు.. మహిళలకు జీవానోపాధి కల్పించుటకు సింగరేణి ఉద్యోగుల..మాజీ ఉద్యోగుల పిల్లలు వారి కుటుంబ సభ్యులకు, అలాగే సింగరేణి ప్రభావిత.. పరిసర ప్రాంత ప్రజల నిరుద్యోగ యువతులకు టైలరింగ్, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్, .మగ్గం వర్బ్స్,.స్పోకెన్ ఇంగ్లీష్, .క్లాత్/జూట్/బంజారా బ్యాగ్స్ వివిధ వృత్తి శిక్షణా తరగతులను ఉచితంగా నిర్వహించి దృవీకరణ పత్రాలను కూడా అందజేయబడును. ప్రత్యేకించి మానబ్ కళ్యాణ్ వెల్ఫేర్ సొసైటి ఆధ్వర్యంలో ఉచితముగా తేనెటీగల పెంపకం మీద శిక్షణ ఇవ్వబడును. ఆసక్తి కలిగిన అభ్యర్థులు వృత్తి విద్యా శిక్షణలో శిక్షణ పొందుటకు అధార్ కార్డ్ తగిన సర్టిఫికెట్స్ జిరాక్స్ కాఫీలు, 2 పాస్ పోర్ట్ సైజ్ పోటోలతో సమీప కార్యాలయములు లేదా సంక్షేమాధికారి కార్యలయం నందు దరఖాస్తూ ఫారముల కొరకు సంప్రదించండి లేదా ఇట్టి పూరించిన ధరఖాస్తులను సింగరేణి సేవా సమితి కార్యాలయం పర్సనల్ విభాగము, జియం కార్యాలయం ఆర్జీ-1 నందు ఈ నెల 30లోగా అందజేయగలరు.

# దుర్గాదేవి వార్షికోత్సవానికి అందరికీ ఆహ్వానం

## శుభ ఆహ్వాన పత్రిక



**గాంధారి,సెప్టెంబర్15 (జనం సాక్షి)**గాంధారి మండల ప్రజలందరికీ ప్రత్యేక ఆహ్వానం ఏటా వైభవంగా నిర్వహించే దుర్గాదేవి 4వ వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను మొట్టమొదటిగా దుర్గాదేవి అమ్మవారి గుడిలో మాజీ సర్పంచ్ సంజీవ్ యాదవ్, మాజీఎంపీటీసీ తూర్పు రాజు, బాలరాజు, మాజీ ఉపసర్పంచ్ రమేష్, దుర్గానగర్ యూత్ సభ్యులు, మండలంలోని వివిధ నాయకులకు ఆహ్వాన పత్రికను ఆవిష్కరణ గాంధారి మండల కేంద్రంలోని దుర్గా నగర్ కాలనీలో నెలకొల్పబడు తున్న దుర్గాదేవి 4వ వార్షికోత్సవ శుభఆహ్వాన పత్రిక అందరికీ అందజేయడం జరిగింది. బ్రహ్మ శ్రీ జోషి సంతోష్ ప్రరోహితులు చేతుల మీదుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు ఇందులో భాగంగా మొదటి రోజు నుండి అమ్మవారికి రోజు ఒక అవతారం అమ్మవారిగా 11 రోజులపాటు ఆఖరి రోజున రాజరాజేశ్వరి అవతారం కన్నుల పండుగ నిర్వహించడం జరుగుతుందని ప్రతిరోజు మధ్యాహ్నం అన్నదానం ఉంటుందని అలాగే ప్రతి రోజు దాండియా కోళల ఆట, భగవద్గీత భక్తి ప్రవచనం అల్పాహార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అంతేకాకుండా ఆఖరి రోజున నందు రాత్రి ఎన్ని గంటలకు పూజలు అందుకున్న అమ్మవారి లడ్డు వేలం వేయబడుతుందని దుర్గ యూత్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలపడం జరిగింది. నాలుగవ తేదీన కలశ ఉద్వాసన, శోభయాత్ర నిమజ్జనం గాంధారి మండల ప్రజలందరికీ ప్రత్యేక ఆహ్వానం అని దుర్గానగర్ యూత్ సభ్యులు తెలిపారు.

# పింఛన్ల పెంపు డిమాండ్ చేస్తూ

## బోధన్ తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

**బోధన్, సెప్టెంబర్ 17 ( జనంసాక్షి ) :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సోమవారం పింఛన్ల పెంపు డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ విహెచ్ పీఎస్, సిపిహెచ్ పీఎస్ ఆధ్వర్యంలో బోధన్ తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేయూత పింఛన్లు పెంచుతామని చెప్పి మోసం చేస్తున్నారనన్నారు. ఫించన్ పెంపు సాధన కొరకై మందకృష్ణ మాదిగ నాయకత్వంలోనే పోరాటాల ద్వారా పింఛన్ల పెంపు సాదించుకుంటామన్నారు. చేయూత పింఛన్లను పెంచని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కొత్త పింఛన్లను వెంటనే మంజూరు చేయాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీనీ రాజకీయంగా భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లసింగారి భూమయ్య మాదిగ, నాయకులు చందన, సైదయ్య, సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడి భవన నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలి

## నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 15 (జనం సాక్షి) :** జిల్లాలో అంగన్వాడి కేంద్రాలకు నిధులు మంజూరుయ్యాయని, నూతనంగా మంజూరైన భవన నిర్మాణాలను వెంటనే చేపట్టాలని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్సు హాల్ లో సోమవారం సాయంత్రం మహిళా, శిశు సంక్షేమ శాఖ పనితీరుపై కలెక్టర్ సమీక్ష జరిపారు. అంగన్వాడి కేంద్రాల నిర్వహణ, అందుబాటులో ఉన్న సదుపాయాలు, సమకూర్చాల్సిన వసతులు తదితర అంశాలపై చర్చించి, ఐ.సీ.డీ.ఎస్, ఇంజినీరింగ్ విభాగాల అధికారులకు సూచనలు చేశారు. జిల్లాలో 1501 అంగన్వాడి కేంద్రాలకు గాను, 494 కేంద్రాలకు సొంత భవనాలు ఉన్నాయని, 610 అద్దె భవనాలలో కొనసాగుతున్నాయని, మరో 397 కేంద్రాలు అద్దె చెల్లించే అవసరం లేకుండా వివిధ భవనాలలో నిర్వహించబడుతున్నాయని జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బీ కలెక్టర్ దృష్టికి తేగా, నూతనంగా మంజూరైన అంగన్వాడి భవనాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను కలెక్టర్ ఆదేశించారు. భవన నిర్మాణాల కోసం అవసరమైన స్థల సేకరణ కోసం మండల తహసిల్దర్లను సంప్రదించి త్వరితగతిన ఈ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. అన్ని కేంద్రాలలో తాగునీరు, టాయిలెట్స్, విద్యుత్ వంటి వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కొత్తగా చేపట్టాల్సిన నిర్మాణాలు, సదుపాయాల కల్పన, మరమ్మతు పనులను తక్షణమే ప్రారంభించి, సకాలంలో పూర్తయ్యేలా, నాణ్యతతో పనులు జరిగేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. పోషణ్ అభియాన్ ను సమర్ధవంతంగా అమలు చేస్తూ చిన్నారులు, గర్భిణీలు, బాలింతల ఆరోగ్యాల పరిరక్షణకు పాటుపడాలని హితవు పలికారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, డీడబ్ల్యుఓ రసూల్ బీ, పంచాయతీరాజ్ అధికారి శంకర్, ఆర్.డబ్ల్యు.ఎస్ డీ.ఈ రాకేష్, సీడీపీఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలి



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 15 (జనం సాక్షి) :**తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తూ సోమవారం భారతీయ జనతా పార్టీ బాన్సువాడ శాఖ ఆధ్వర్యంలో సోమవారం పోస్టర్లను ను కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కొనాల గంగారెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం 1947 ఆగస్టు 15న వచ్చినప్పటికీ, తెలంగాణకు మాత్రం 1948 సెప్టెంబర్ 17 నాడు సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత దేశంలో విలీనం చేయడం జరిగిందన్నారు. ఎంతోమంది పోరాటాల ఫలితంగానే తెలంగాణ ప్రాంతానికి స్వాతంత్రం వచ్చిందని గతంలో టీఆర్ఎస్ పార్టీ మేం అధికారంలోకి వచ్చిన తరువాత తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని చెప్పి, తెలంగాణ ప్రజలను మోసం చేసిందని, ఇప్పుడున్న ప్రభుత్వం కూడా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకుండా తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తోందని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని బిజెపి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాయి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్, రూరల్ మండల అధ్యక్షులు మజ్జిగ శ్రీనివాస్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి చిరంజీవి ఉమేష్, పట్టణ ఉపాధ్యక్షులు గజ్జల మహేష్, గుడుగుట్ల అనిల్, బిజెపి నాయకులు పాశం భాస్కర్ రెడ్డి ఉప్పల అశ్విన్. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఈ యూరియా కొరత పాపం ఎవరిది ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్మేట రాజు



**ముస్తాబాద్ సెప్టెంబర్ 15( జనం సాక్షి ):** ముస్తాబాద్ మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కోమ్మెట రాజు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏ రాష్ట్రానికి ఎంత ఎరువులు కావాలో, ఆ రాష్ట్ర ప్రభుత్వాలు పంట సాగు వివరాల ఆధారంగా, కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తాయి. దీని ఆధారంగా కేంద్ర ప్రభుత్వం మన దేశంలో ఎంత తయారు అవుతుంది, మిగతా అవసరమయ్యే ఎరువులు వేరే దేశాల నుండి ఎప్పుడు, ఎంత దిగుమతి చేసుకోవాలి అనే ప్రణాళికలు తయారు చెయ్యాలి.సాధారణంగా మన దేశం 40 శాతం యూరియా చైనా, ఒమెన్ మరియు ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకుంటుంది. మన విశ్వ గురువు మోదీ ప్రభుత్వం ఈ ఎరువులను తెప్పియడంలో విఫలం అయ్యారు. మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియా పేరుతో ఉదరగొడుతున్న కేంద్ర ప్రభుత్వం దేశీయ స్థాయిలో తయారీని ప్రోత్సహించకపోగా, యూరియా తయారు చేసే కంపెనీలకు సబ్సిడీ డబ్బులు సమయానికి ఇవ్వకపోవడం వల్ల వారు యూరియా ఉత్పత్తి తగ్గించారు. మన రాష్ట్రంలో ఉన్న రామగుండం ఎరువుల కర్మాగారం కేంద్ర ప్రభుత్వం అధీనంలో ఉంటుంది. ఈ మోడీ ప్రభుత్వం మీద మీద మొక్కుబడిగా రిపేర్ చెయ్యడం వల్ల ఒక నెల నడిస్తే రెండు నెలలు మెయింటేన్స్ వస్తుంది. దీనివల్ల ఈ కర్మాగారం ఉత్పత్తి సామర్థ్యం చాలా తగ్గింది. మన రాష్ట్ర బిజేపీ 6 ఎంపీ లు, ఇద్దరూ కేంద్ర మంత్రులు మన రాష్ట్ర ఎరువుల అవసరాలు ఎంత , మన రాష్ట్రంలో తయారీ ఎంత , బయట నుండి ఎంత కావాలి అనే కనీస అవగాహన లేదు. కేసీఆర్ తెలంగాణ గాణముఖ్యమంత్రిగా ఉన్నపుడు, కేసీఆర్ కు వ్యవసాయం పట్ల ఉన్న అవగాహన, రైతులు పట్ల ప్రేమ , ఏ పంటలకు, ఎంతెంత ఎరువులు వేయాలి అనే విషయ పరిజ్ఞానం ఉంది కావున, అధికారులతో ముందస్తు సమీక్షలు జరిపి దేశంమొత్తం డిమాండ్ లేని సవ ుయంలో అనగా మార్చి, ఏప్రిల్, మే నెలల్లో ఎరువులను తెచ్చి గ్రామాలలో నిలువ చేశారు. దీనివల్ల రైతులు ఎటువంటి బాధబంది లేకుండా వ్యవసాయం చేశారు, మంచి దిగుబడులు తీశారు రాష్ట్రాన్ని దేశంలో ప్రథమ స్థానంలో ఉంచారు. కానీ ప్రస్తుతం ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారులతో ముందస్తు సమీక్షలు నిర్వహించకపోగా, యూరియా తెప్పించుకోవడంలో కనీస అవగాహన లేకపోవడం వల్ల ఈ సమస్య మరింత జాటిలమయ్యింది, వెస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా వరి పంట పొట్ట దశలో ఉంది, మొక్క జొన్న కంకి వేసి దశలో ఉంది, ప్రత్తి పంట పూత మరియు కాయ దశలో ఉన్నాయి. ఈ దశలలో యూరియా సమయానికి తప్పనిసరిగా వేయాలి, ఒకవేళ యూరియా సమయానికి వేయకపోయినా లేదా ఆలస్యంగా వేసిన దిగుబడులు తగ్గుతాయి, ఇప్పటిదాకా పెట్టిన పెట్టుబడులు కూడా రావు. అసలుకే యూరియా దిక్కులేదురా నాయనా అంటే, సందట్ల సడేమియా లాగా ఈ కాంగ్రెస్ నాయకులు వచ్చిన యూరియా ను బ్లాక్ మార్కెట్ చేసి సంచికి 400 నుండి 450 రుపాయలు తీసుకొని, అవసరం లేని మందులను అంటగడుతూ రైతులను రాబందుల్లా దోచుకుంటున్నారు .ఈ పాపాలకు కారణం కేంద్రం లో ఉన్న మోదీ ప్రభుత్వం మరియు రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కదా. అన్నారు

# యాత్ర దానమును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

### బోధన్ డిపో మేనేజర్ బి విశ్వనాథ్



**బోధన్, సెప్టెంబర్ 15 ( జనంసాక్షి ) :** టిజిఎస్ ఆర్టీసీ ఎండి వీసీ సజ్జనర్ ఆదేశాల మేరకు ఆర్టీసీ యందు యాత్ర దానం (మానవ సంబంధాల వారధి ) పేరుతో ఒక నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బోధన్ డిపో మేనేజర్ బి విశ్వనాథ్ సోమవారం కోరారు. ఈ సంద ర్భంగా బోధన్ డిపో నుండి నిరాశ్రయులైన వృద్ధులకు, దివ్యాం గులకు, విద్యార్థులకు మరియు ఇతర ప్రయాణికులను పుణ్యక్షేత్రాలకు, పర్యాటక ప్రాంతాలకు, విహారయాత్రలకు యాత్ర దానంలో భాగంగా తీసుకెళ్లేందుకు కార్యచరణ రూపొందించడం జరిగిందన్నారు. సమాజంలో ఉన్న స్వచ్ఛంద సంస్థలు ఎన్ఆర్ఐలు, కార్పొరేట్ సంస్థలు, ఎన్జీవోలు, లయన్స్ క్లబ్ సంఘాలు రకరకాల దానాలు చేస్తూ ప్రజలకు సేవలను అందిస్తున్నారని అదేవిధంగా యాత్ర దానంతో విహారయాత్రలకు, వైజ్ఞానిక యాత్రలకు , పర్యాటక యాత్రలు , పుణ్యక్షేత్రాలు చూడలేని వారికి అందించాలని బోధన్ డిపో మేనేజర్ కోరారు. సామాజిక సేవలో ఉన్న వ్యక్తులు, ఎన్నారైలు, డబ్బులు ఉన్న ఎవరైనా పుట్టినరోజు , వివాహ శుభకార్యం పురస్కరించుకొని యాత్ర దానం అందిస్తే ఆర్టీసీ ఈ నిధులతో యాత్ర దానం చేపట్టనుందన్నారు. యాత్ర దానం గిఫ్ట్ ఎ బస్ ట్రావెల్ పథకం ద్వారా సమాజంలోని నిరుపేదలు , అనాథలు, వృద్ధులు, వికలాంగులు వంటి వర్గాలకు సాంఘిక ప్రయోజనం కలిగే విధంగా ఆర్టీసీ సంస్థ ప్రయత్నాలు చేస్తుందని, యాత్ర దానంపై బోధన్ డిపో పరిధిలో 9959226001, 7382843670 నెంబర్లను సంప్రదించాలని డిపో మేనేజర్ విశ్వనాథ్ కోరారు.

# సిఎస్ఆర్ నిధులతో మోడీ గిఫ్ట్ గా సైకిళ్ల పంపిణీ



**గంభీరావుపేట సెప్టెంబరు 15 (జనం సాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మండలంలోని సోమవారం రోజు సి ఎస్ ఆర్ నిధులతో మోడీ గిఫ్ట్ కానుకగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిబండి సంజయ్ కుమార్ , జన్మదినం సందర్భంగా ప్రభుత్వ బడిలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా 20,000 సైకిళ్లు పంపిణీ భాగంగా గోరంటాల గ్రామంలో 13 విద్యార్థినీ విద్యార్థులకు మరియు సముద్రా లింగాపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు 21 సైకిళ్లు పంపిణీ చేశారు, భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి మండల అధ్యక్షులు కోడె రమేశ్ తోపాటు గోరంటాల హెచ్ఎం మనోహర్ రెడ్డి , జ్యోతి సముద్రా లింగాపూర్ హెచ్ఎం రామారావు. ఓ బి సి రాష్ట్ర అధికార ప్రతినిధి కొక్కు దేవేందర్ యాదవ్ బిజెపి నాయకులు ఓబిసి మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు వజిత్ హుస్సేన్ ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ మోహన్ ఎలేందర్ మహేష్ స్వామి నాగరాజు గౌడ్ సర్వోత్తమ్ రవీందర్ ప్రసాద్ మహేష్ యాదవ్ రాజిరెడ్డి రాజు సత్యం చంద్రం యాదవ్ దేవేందర్ యాదవ్ శ్రీనివాస్ చారి పుల్యా నాయక్ దేవ గౌడ్ సంజీవ్ రాకేష్ శ్రీనివాస్ దేవేందర్ నాయక్ రాజు ప్రసాద్ రమేష్ దుబాయ్ శీను భరత్ స్వామి వెంకట్ గోవర్ధన్ శ్రీకాంత్ సాయి కిరణ్ సాయి కిరణ్ రెడ్డి అరుణ్ సాయి సురేష్ గౌడ్ నవీన్ గౌడ్ ప్రసాద్ మరియు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే మక్కాన్సింగ్ పాలన హిట్లర్ పాలనను తలపిస్తోంది



**గోదావరిఖని, జనంసాక్షి :**రామగుండం లో ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ ఓ నియంతలాగా వ్యవహరిస్తున్నాడు.... ఎమ్మెల్యే చేస్తున్న పాలన హిట్లర్ పాలన తరహాలో సాగుతుందని, ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం అడిగితే కుల్చివేతలు, కమీషన్ల కోసమే కట్టాడాల నిర్మాణాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో బంద్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రామగుండం నియోజకవర్గంలో కాంగ్రెస్ నియంత నియంతృత్వ ధోరణి అద్దం పడుతుందన్నారు. లక్ష్మీ నగర్ లో వ్యాపారస్తులు బెదిరింపులకు గురి చేస్తూ బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన రామగుండం పారిశ్రామిక ప్రాంత బంద్ ను విఫలం చేసేందుకు కుట్రలు చేశారని ఆరోపించారు.రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అభివృద్ధి పేరిట చిరు వ్యాపారస్తుల దుకాణాలలో కూల్చి వేస్తూ వారి జీవితాలను రోడ్డుపై పడవేశారని అన్నారు. కూల్చివేతలు ఎందుకు చేస్తున్నారో, దుకాణం దారులకు ఎలాంటి ముందస్తుగా సమాచారం ఇవ్వకుండా కుల్చివేతలు చేస్తున్నరన్నారు. రోడ్డు వెడల్పు కోసం చేపడుతున్న ప్రణాళికలుఇక్కడిప్రజలకు వివరించాల్సిన అవసరం ప్రజాప్రతినిధి ఉందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన బంద్ కు సహకరించవద్దని లక్ష్మీ నగర్ వ్యాపారస్తులు బందులో పాల్గొంటే మరో ఐదు సీట్లు భవనాలను తొలగిస్తామని చెప్పి బెదిరింపులకు పాల్పడ్డారని చెప్పారు. రామగుండంలో హిట్లర్ తరహా పాలన చేస్తున్న ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ ప్రజల నుంచి తిరుగుబాటు తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని గాంధీనగర్ లక్ష్మినగర్ , ఎన్టీపీసీలో కుల్చివేసినా దుకాణదారులకు నష్టపరిహారంచెల్లించాలని వారికి ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలని డిమాండ్ చేసారు. బి.ఆర్.ఎస్ పార్టీ చిరు వ్యాపారులు పట్ల పోరాడుతుందని వారికి అండగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు గోపు అయులయ్య యాదవ్ మాజీ కార్పోరేటర్లు గాధం విజయ కల్వచర్ల కృష్ణ వేణీ బాదె అంజలి నాయకులు బోడ్డు రవీందర్ బోడ్డుపల్లి శ్రీనివాస్ ఆర్శనపల్లి శ్రీనివాస్ మేడి సదానందం నూతి తిరుపతి మేతుకు దేవరాజ్ సట్టు శ్రీనివాస్ ముద్దసాని సంధ్యా రెడ్డి బుర్ర వెంకటేష్ వెంకటస్వామి ఇరుగురాళ్ల శ్రావన్ రాజ్ కుమార్ చింటూ కిరన్ జీ రామారాజు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో ఘనంగా దర్గా ఉత్సవాలు

### ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న మత గురువులు



**నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్ 15 జనం సాక్షి...**మండల కేంద్రంలోని గోపాల్ పేట్ గ్రామంలో పీరానే పీర్ గౌసే ఆజం దస్తగీర్ హజ్రత్ సయ్యద్ అబ్దుల్ ఖాదర్ జిలానీ దర్గా ఉత్సవాలు సోమవారం భక్తి శ్రద్దలతో,కన్నుల పండువగా ఘనంగా నిర్వహించారు.ఖాన్ ఖాయే ఆబిదుల్ హాష్మీ పీఠాధిపతి హజ్రత్ ముహమ్మద్ షరీఫొద్దీన్ షత్తారీ ఉల్ ఖాద్రీ ఆధ్వర్యంలో దర్గా ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ దర్గా ఉత్సవాలలో సంగారెడ్డి జిల్లా అన్నాసాగర్ ఖాన్ ఖాయే హాష్మీ దర్గా జనషిన్ హజ్రత్ సూఫీ షా మొహమ్మద్ హుస్సేన్ షత్తారీ ఉల్ ఖాద్రీ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై దర్గా ఉత్సవాలను నిర్వహించారు.ఈ ఉత్సవాలలో భాగంగా సోమవారం ఉదయం ఖురాన్ పఠణంతో ఉర్సు ఉత్సవాలు ప్రారంభించారు.అనంతరం దర్గావద్ద గంధం,చాదర్లను దర్గాపై సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం ఖవ్వాలీ కార్యక్రమమం నిర్వహించారు.కుల,మతాలకు అతీతంగా ఈ ఉర్సు ఉత్సవాలు జరిగాయి. నాగిరెడ్డి పేట మండలంతో పాటు ఎల్లారెడ్డి,లింగంపేట, నిజాంసాగర్,పిట్లం,మెదక్,తదితర మండలాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాల్తుమ్మెద దర్గా పీఠాధిపతి హజ్రత్ సూఫీ షా మొహమ్మద్ రహీం షత్తారీ ఉల్ ఖాద్రీ,హజ్రత్ సూఫీ షా మహమ్మద్ ఖాజా మొయినుద్దీన్ షత్తారీ ఉల్ ఖాద్రీ,రాస్పల్లి దర్గా పీఠాధిపతి,హజ్రత్ సూఫీ షా ఆబిద్ అలీ షత్తారీ ఉల్ ఖాద్రీ, మహమ్మద్ అబ్దుల్ కరీం షత్తారీ ఉల్ ఖాద్రీ, షాదుల్లా చిస్తీ ,షామునీర్ బాబా,ఖాజా, షా ఇబ్రహీం,ఫరీద్,గౌస్, మస్యుద్దిన్,వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ వ్యాధి ప్రభలకుండా జిల్లావ్యాప్తంగా పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 (జనం సాక్షి)** జిల్లాలో వర్షం కురుస్తున్నందున డెంగ్యూ వ్యాధి ప్రబల కుండా జిల్లా వ్యాప్తంగా గ్రామా లలో పారిశుధ్య కార్యక్రమాలు పగడ్బందీగా నిర్వహించేలా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా నేల చిత్తడిగా మారి, నీరు నిలవ ఉండడం ద్వారా దోమలు వృద్ధి చెంది డెంగ్యూ మలేరియా వ్యాధులు వ్యాపింపచేసే అవకాశం ఉన్నందున జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాలు పగడ్వాందిగా నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి మురళిని ఆదేశించారు. అదేవిధంగా పారిశుధ్య కార్యక్రమాలను మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. జిల్లాలో గల అన్ని మున్సిపాలిటీలలో మున్సిపల్ కమిషనర్లు పారిశుధ్య కార్యక్రమాలను పగడ్బందీగా నిర్వహించాలని సూచించారు. రానున్న రెండు మూడు రోజులు జిల్లాలో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఇందిరమ్మ గృహాల నిర్మాణ ప్రగతిలో వేగం పెంచాలని సూచించారుఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ కామారెడ్డి ఆర్డిఓ వీణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాగిరెడ్డిపేట్ ఎంపీడీవోగా డి.లలిత కుమారి



**నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్ 15 జనం సాక్షి...** నాగిరెడ్డిపేట్ ఎంపీడీవోగా డి.లలిత కుమారి బాధ్యతలు చేపట్టారు.నాగిరెడ్డిపేట్ ఇన్చార్జి ఎంపీడీవోగా గత కొన్ని రోజులుగా ఎంపీవో ప్రభాకర్ చారి బాధ్యతలు కొనసాగించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వహించిన డి.లలిత కుమారి నాగిరెడ్డిపేట మండల ఎంపీడీవోగా బాధ్యతలు సోమవారం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రభాకర్ చారి,సీనియర్ అసిస్టెంట్ ప్రకాష్,జూనియర్ అసిస్టెంట్ అరుణ్ కుమార్ ఉన్నారు.

## ఉత్తమ విద్యార్థులకు బహుమతుల ప్రదానం



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 15 (జనం సాక్షి) :**యూత్ ఫెస్ట్ 2025 లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువజన దినోత్సవ సందర్భంగా నిజామాబాదు లోని జిల్లా స్థాయి లో గత నెల 25వ తేదీన గిరిరాజ్ డిగ్రీ కాలేజీలో ఏర్పాటుచేసిన 5కే రెడ్ రన్ కళాశాల బాలుర విభాగంలో గిరిరాజ్ గవర్నమెంట్ కాలేజీ తరపున సిద్దార్థ్ మొదటి స్థానం (1000 నగదు బహుమతి), బాలాజీ రెండవ స్థానం (500 నగదు బహుమతి) లు కైవసం చేసుకున్నారు. అలాగే బాలిక ల విభాగంలో శ్రీవర్ధిని గిరిరాజ్ కాలేజ్ మొదటి స్థానం ఆ(1000 నగదు బహుమతి) అలాగే సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళ డిగ్రీ కాలేజ్ లో చదువుతున్న విద్యార్థి అఖిల ద్వితీయ స్థానం (500 నగదు బహుమతి) ని గెలుపొందారు. అలాగే గత నెల 23వ తేదీన బోర్గం( పి )హై స్కూల్ నందు నిర్వహించిన క్విజ్ పోటీల లో ముబారక్ నగర్ కు చెందిన జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు దీక్షిత మరియు గంగోత్రి మొదటి స్థానం (1000 నగదు బహుమతి) అలాగే కుమార్ గల్లికి చెందిన గవర్నమెంట్ హై స్కూల్ విద్యార్థినిలు మహేక్ ఫిర్దోస్ మరియు లావణ్య రెండవ స్థానం (500 నగదు బహుమతి) ను పొందారు. జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు అంకిత్ చేతుల మీదుగా మెమంటో, ధ్రువీకరణ పత్రం, నగదు బహుమతులతో విద్యార్థిని విద్యార్థులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) ఏ. కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలినా చొంగుతూ మావి, డిఆర్డిఏ పిడి సాయ గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా రాజ శ్రీ, జిల్లా టీబి నియంత్రణ అధికారిణి డా. దేవి నాగేశ్వరి, జిల్లా విద్యాధికారి అశోక్, డిహెచ్ఈ ఘన్పూర్ వెంకటేశ్వర్లు, డిపిఎం సుధాకర్, టీబిసీవో రవి గౌడ్, నవీన్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ రజాకార్ల అకృత్యాల మధ్య నలిగిపోయింది



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 (జనం సాక్షి)**సెప్టెంబర్ 17: తెలంగాణ విమోచన దినోత్సవం పై బీజేపీ జిల్లా కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షుడు తెలంగాణ విమోచన దినోత్సవం కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ ఆగస్ట్ 15, 1947న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినా, దేశ నడిబొడ్డున ఉన్న తెలంగాణ ప్రాంతం మాత్రం నిజాం నియంతృత్వం, రజాకార్ల అకృత్యాల మధ్య నలిగిపోయింది. నిజాం రాజ్యంలో వందేమాతరం అంటే నేరమైంది... భారత్ మాతా కీ జై నినాదం శిక్షార్హం అయ్యింది భారత జాతీయ జెండా త్రివర్ణ పతాకం నిషేధమైంది. తెలుగు భాష పరాయిదిగా మారింది. పచ్చి మతోన్మాది ఖాసీం రజ్వీ నేతృత్వంలోని రజాకార్ల మూక అకృత్యాలు అన్నీ ఇన్నీ కాదు. మనుషులను వరసలో నిలబెట్టి తుపాకీతో కాల్చి చంపడాలు. చెట్టుకు కట్టి సామూహికంగా ఉరితీయడాలు. మహిళలచే నగ్నంగా బతుకమ్మలు ఆడించడాలు. హత్యలు, అత్యాచారాలు, అఘాయిత్యాలు, దోపిడీలు, దొమ్మీలు .చెప్పుకుంటూ పోతే నిజాం రాజ్యంలో ప్రజలు ప్రత్యక్ష నరకాన్ని అనుభవించారని అన్నారు. నియంతృత్వాన్ని ఎదిరించిన ఇక్కడి ప్రజల వీరత్వానికి,ఆపరేషన్ పోలో' పేరిట పోలీస్ యాక్షన్ చేపట్టిన సర్దార్ వల్లభాయ్ పటేల్ ధీరత్వం తోడవడంతో, భారత సైన్యం చేతిలో ఓడిన నిజాం 1948 సెప్టెంబర్ 17న లొంగిపోవడంతో తెలంగాణకు స్వాతంత్ర్యం వచ్చిందనీ అన్నారు. తెలంగాణ స్వాతంత్ర్య పోరాటం, నిజాంను ఎదిరించిన యోధుల త్యాగాలు, పోరాటాలు నేటి తరానికి తెలియాలన్నా.. వారిని సముచితంగా స్మరించుకోవాలన్నా సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాలను అధికారికంగా నిర్వహించాలనీ అన్నారు. 2014లో స్వరాష్ట్రం సిద్ధించిన తర్వాత సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాలను అధికారికంగా నిర్వహించుకోవచ్చని ప్రజలు అనుకున్నారు. కానీ నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ద్వంద్వ వైఖరి వల్ల తెలంగాణ ప్రజల ఆశలు అడియాసలే అయ్యాయి. ఉద్యమ కాలంలో 17 సెప్టెంబర్ అధికారికంగా ఎందుకు నిర్వహించరు అని నిలదీసిన కేసీఆర్ అధికారంలోకి రాగానే ఓవైసీలకు తలొగ్గి స్వరం మార్చారు. రజాకార్ల వారసులైన ఎంఐఎంకు భయపడి తెలంగాణ ప్రజల ఆకాంక్షలను వమ్ము చేశారని అన్నారు. కేంద్రమే సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు అధికారికంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా నిర్వహించక తప్పని పరిస్థితులు నెలకొన్నాయి. అయితే, సెప్టెంబర్ 17 ప్రాధాన్యాన్ని తప్పుదారి పట్టించేలా గత ముఖ్యమంత్రి కేసీఆర్ జాతీయ సమైక్యతా దినోత్సవం'గా, ప్రస్తుత రేవంత్ రెడ్డి సర్కార్ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం'గా వేడుకలను అధికారికంగా నిర్వహించారు. పక్కదారి పట్టించే మారుపేర్లతో కాకుండా సెప్టెంబర్ 17 వేడుకలను తెలంగాణ విమోచన దినోత్సవం'గానే నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాలు జరపాలని 1998లో మొదలుపెట్టిన బిజెపి పోరాటం మధ్యలో కరోనా కారణంగా రెండేళ్లు మినహాయిస్తే 25 ఏళ్లుగా కొనసాగుతోందనీ, ఈసారి బిజెపి విమోచన ఉద్యమ రజతోత్సవాలను జరుపుకుంటున్నామని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగి సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాలను జరపాలని బీజేపీ డిమాండ్ చేస్తుందని అన్నారు..

### నాగిరెడ్డిపేట్ మండల వివోఎల అధ్యక్షునిగా మల్లేశం



**నాగిరెడ్డిపేట,సెప్టెంబర్ 15 జనం సాక్షి...**నాగిరెడ్డిపేట్ మండల ఐకెపి వివోఎల అధ్యక్షునిగా జలాల్పూర్ వివోఏ మల్లేశంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. సోమవారం నాగిరెడ్డిపేట మండల పరిధిలోని ఐకెపి కార్యాలయంలో బిఓఎల్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు .గౌరవ అధ్యక్షులుగా బాలకిషన్,ఉపాధ్యక్షురాలుగా హేమలత, కార్యదర్శిగా సాయిబాబా,సహాయ కార్యదర్శిగా లావణ్య,కోశాధికారిగా దావీద్, సలహాదారులుగా ప్రతాప్రెడ్డి,పోచయ్య,పీక్ల నాయక్, మల్లేశం, సుభాషిని, మేనక,రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో ను సన్మానించిన బిఆర్ ఎస్ పార్టీ నాయకులు

**ముస్తాబాద్ సెప్టెంబర్ 15 (జనం సాక్షి):**ముస్తాబాద్ మండల ఎమ్మార్వో గా నూతన బాధ్యతలు స్వీకరించిన రామచందర్ మర్యాదపూర్వక కలిసి శాలువాతో సత్కరించిన ముస్తాబాద్ పట్టణబీ ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎద్దండి నరసింహారెడ్డి, రామలక్ష్మణ పల్లె మాజీ సర్పంచ్ దమ్మ రవీందర్ రెడ్డి, పోతుగల్ ప్యాక్స్ డైరెక్టర్ కట్ట బాపురావు, మాజీ సర్పంచ్ కృష్ణ, మహేందర్ రెడ్డి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు





## సైకిళ్లు పంపిణీ బిజెపి నాయకులు

**ముస్తాబాద్ సెప్టెంబర్ 15 (జనం సాక్షి):** ముస్తాబాద్ మండలం బంధానకల్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు 33 సైకిల్ లను బిజెపి మండల అధ్యక్షులు సౌల క్రాంతి కుమార్ పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశ ప్రధాని నరేంద్ర మోడి సబ్బండ వర్గాల ప్రజలకు ఏదో ఒక రూపకంగా సాయం చేయలేని ఒక సంకల్పంతో ముందుకు సాగుతుంది, కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అందిస్తున్న టువంటి సైకిళ్లు నిరుపేదల విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నంటి పిల్లలకు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్ , మాజీ మండల అధ్యక్షులు కస్తూరి కార్తీక్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి బుచ్చెల్లి మహేశ్వరి , శక్తి కేంద్రం ఇన్చార్జి రాజుగారు బూత్ అధ్యక్షులు అగ్రహారం శేఖర్ , చల్ల శ్రీకర్ , పడిగే మహేష్ , సీనియర్ నాయకులు కస్తూరి తిరుమలేష్ వంశీ తదితర నాయకులు పాల్గొన్నారు

## మైతాపూర్ దుర్గాదేవి ఆలయ కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక

**రాయికల్ సెప్టెంబర్15 (జనం సాక్షి):**మండలంలోని మైతాపూర్ కనక దుర్గాదేవి ఆలయ కమిటీ నూతన కార్యవర్గాన్ని సోమవారం గ్రామంలోని హనుమాన్ మందిరం వద్ద నిర్వహించిన ఓటు పద్దతి ఎన్నికల ద్వారా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా రాజనాల మధు కుమార్, ఉపాధ్యక్షుడిగా వంగ మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా శివనీతి అమరేందర్, కోశాధికారిగా నాగిరెడ్డి రఘుపతి,సహాయ కార్యదర్శిగా దేశవేణి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. అలాగే వివిధ కుల సంఘాల ప్రతినిధులు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

## ఘనంగా ఇంజనీర్స్ డే




**మెట్ పల్లి, సెప్టెంబర్ 15,(జనం సాక్షి)**కోరుట్ల పట్టణంలోని ఇస్తా ఓటరులను నిర్వహించిన ఇంజనీర్స్ డే ని ఇంజనీర్లు అందరూ ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంజనీరింగ్ డే గురించి వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 15న భారతదేశం జాతీయ ఇంజనీర్ల దినోత్సవాన్ని జరుపుకుంటుందని ఇది ప్రముఖ సివిల్ ఇంజనీర్, భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తారన్నారు. ఇంజినీర్లు దేశాభివృద్ధికి వెన్నెముకల్లా ఉండి, మౌలిక సదుపాయాలు, భవనాలు, డ్యామ్లు, బ్రిడ్జీలు, కంప్యూటర్లు, ఇతర ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలకు ఆద్యులు అవుతున్నారనీ అన్నారు. దేశంలోని విద్యాసంస్థలు, కళాశాలలు, ఇంజనీరింగ్ విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారనీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భార్గవి శర్మ, మహ్మద్ ఇర్ఫాన్ అధ్యక్షుడు మహ్మద్ నసీర్,మహ్మద్ ఇర్ఫాన్అ,జర్ ,మొహీద్, జాకీర్,రెహమాన్ యూజర్, జునైద్ తదితరులు పాల్గొన్నారు.

### మత్తడ దుంకుతున్న ఆలుమగలు చెరువు.. ఆనందంలో రైతులు

**గంభీరావుపేట సెప్టెంబర్ 15 జనం సాక్షి** గంభీరావుపేట మండల కేంద్రంలోని రైతుల కళ నెరవేరింది, ఎన్నో రోజులుగా మండలంలోని అన్ని చెరువులు మత్తెడ దుంకుతున్నాయి కానీ ఆలుమగలు చెరువు నిండాక రైతులు ఎంతో ఇబ్బంది పడ్డారు, ఎట్టకేలకు సోమవారం రోజు సాయంత్రం నుండి మత్తడ ప్రారంభించింది, దీనితో రైతులు దాదాపు చెరువు కింద ఉన్న రెండు వేల ఎకరాలు ఖరీఫ్ రబీ రెండు పంటలు పండించుకోవడానికి వీలుంటుందని రైతులు సంతోషాన్ని వ్యక్తం చేశారు, చెరువు నిండక నానా అవస్థలు పడ్డామని ఎట్టకేలకు చెరువు నిండడంతో రైతులు మారావేణి మహేష్. మారావేణి మల్లేశం. రాజాం పర్శరాములు. లింగారెడ్డి శ్రీనివాస్. సురేందర్ రెడ్డి. పోషిరెడ్డి. మరియు ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## ఎన్‌సిసి జాతీయ స్థాయి శిక్షణ శిబిరంలో పారమిత ఎన్ సిసి విద్యార్థుల ప్రతిభ



కరీంనగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):సెప్టెంబర్ 2 నుండి సెప్టెంబర్ 13 వరకు వరంగల్ పట్టణంలో డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఎన్. సి. సి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్ క్యాంపులో స్థానిక మంకమ్మ తోటలోని పారమిత పాఠశాల ఎన్. సి. సి క్యాడెట్లు పాల్గొన్నట్లు పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు. నేటి యువత లో జాతి సమైక్యతను, దేశభక్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో బీహార్ , జార్ఖండ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన ఎన్. సి. సి క్యాడెట్ల మధ్య వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో నిజామాబాద్ ఎన్. సి. సి గ్రూప్ హెడ్ క్వార్టర్ విభాగం నుండి పారమిత పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న పారమిత ఎన్. సి. సి క్యాడెట్లు గజ్జల శ్రీ రాం తేజ్ (డ్రాయింగ్ ), ఉయ్యాల నందీశ్వర్ (వాయి ద్యం) సర్గన వర్షిత్ (క్రీడలు (ఖో ఖో ) పాల్గొని అత్యద్భుత ప్రదర్శన కనబరిచారు. అద్భుత ప్రతిభ కనబరిచిన పారమిత పాఠశాల ఎన్. సి. సి క్యాడెట్లను 9 తెలంగాణ ఎన్. సి. సి బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ ఎకె.జయంత అభినందించారు. ఈ పోటీలలో నిజామాబాద్ ఎన్. సి. సి గ్రూప్ నుండి 31 మంది ఎన్.సి.సి కాడెట్లు పాల్గొనగా పారమిత పాఠశాల నుండి ముగ్గురు ఎన్. సి. సి క్యాడెట్లు ప్రశంసా పత్రాలు పొందడం గమనార్హం. ఈ క్యాంపులో పాల్గొన్న పారమిత ఎన్. సి. సి క్యాడెట్లను పారమిత పాఠశాలల అధినేత డా.ఇ. ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, సమన్వయ కర్త శ్రీనాథ్, ఎన్.సి.సి ఎక్స్ సర్వీస్ మెన్ రమేష్ , ఉపాధ్యాయులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

## పెంచిన పెన్షన్ లు ఇవ్వకుంటే రేవంత్ రెడ్డి తో తాడోపేడో తేల్చుకుంటాం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 (జనం సాక్షి)అధికారం లోకి వచ్చి 22 నెలలు గడిచినా వికలాంగుల కు ఇస్తామన్న 6 వేలు, వృద్ధులు వితంతువులు చేయూత పెన్షన్ దారుల కు ఇస్తామన్న 4 వేల పెన్షన్ ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇవ్వడం లేదని ఇందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అందుకు ఈనెల 15 న బాధితులైన వికలాంగుల చేయూత పెన్షన్ దారుల తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో తాడోపేడో తేల్చుకుంటామని గుర్తు చేశారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ హామీ గా అధికారం లోకి వచ్చిన మొదటి నెల నుంచే పెంచిన పెన్షన్ లను అమలు చేస్తామని చెప్పి పదవి లోకి వచ్చిన తర్వాత వికలాంగులను, వృద్ధులు వితంతువుల ను గీత, నేత బీడీ కార్మికులను దారుణంగా మోసం చేస్తున్నాడని, భూస్వాములకు రైతు బంధు, రైతు రుణమాఫీ చేస్తూ ఏ ఆధారం లేక పెన్షన్ల మీద బ్రతుకుతున్న వికలాంగుల, మరియు చేయూత పెన్షన్ దారుల పొట్టలు కొడుతున్నాడని గుర్తు చేస్తున్నాంరేపు నాందేడ్ జిల్లా దెగ్లూరు కు సామాజిక ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ వస్తున్నారని తెలియజేస్తూ సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నాం. సోమవారం కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట మహాధర్నా నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఇంచార్జి మంథని సామ్యెల్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరు కాగా విహెచ్ పి ఎస్ నాయకులు సతీష్ సీనియర్ నాయకులు కంతి పద్మారావు మండల అధ్యక్షులు మరియు చేయూత పెన్షన్ దారులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ముస్కుల సురేందర్ రెడ్డి



మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా మంథని రెడ్డి సేవాసంక్షేమ సంఘం అధ్యక్షులుగా ముస్కుల సురేందర్ రెడ్డి ఎన్నికయ్యారు. మంథని పట్టణంలోని రెడ్డి సంఘం భవనంలో ఎన్నికలు నిర్వహించారు. గౌరవ అధ్యక్షులుగా మండల సత్యనారాయణ రెడ్డి, అధ్యక్షులుగా ముస్కుల సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కర్క కొండారెడ్డి, ప్రధాన కార్యదర్శి గా ఎలుక సత్యనారాయణ రెడ్డి, సహాయ కార్యదర్శిగా ముసిపట్ల రమణారెడ్డి, మూల శేఖర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా లంబు ప్రభాకర్ రెడ్డి, అల్ల రమణారెడ్డి, గంట్ల పురేందర్ రెడ్డి మారం సత్యనారాయణ రెడ్డి, రిక్కీల కిషన్ రెడ్డి, మాసిరెడ్డి రాజి రెడ్డి ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా చందుపట్ల సుధాకర్రెడ్డి వ్యవహరించారు. సహాయమలుగా బెల్లంకొండ గట్ల భరత్ రెడ్డి వ్యవహరించారు.



## నూతన గ్రామపంచాయతీ పనులు ప్రారంభించిన ఏళ్ల బాల్ రెడ్డి

ముస్తాబాద్ సెప్టెంబర్ 15 (జనం సాక్షి):ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామంలో పాత గ్రామపంచాయతీ తొలగించి అదే స్థలంలో నూతన గ్రహం పంచాయితీ పనులను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకు వచ్చిన తర్వాత ప్రతి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనాలు సంఘ భవనాలు, సిసి రోడ్లు మురికి కాలువలు, ఏర్పాటు చేయడం జరుగుతుంది ఇందిరమ్మ రాజ్యంలో బడుగు వర్గాల ప్రజలకు ఏదో ఒక రూపకంగా సాయం చేయడం జరుగుతుంది జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దేవి రెడ్డి, మామిండ్ల ఆంజనేయులు, బాల్ రెడ్డి, బాల గౌడ్, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు

## కలెక్టర్ కార్యాలయంలో పోషణ మాసం నిర్వహణ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 (జనం సాక్షి)

తెలంగాణ ప్రభుత్వం మహిళలు పిల్లల వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ,కామారెడ్డి జిల్లా మహిళాభివృది శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణా మాసం కార్యక్రమాన్ని కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పాల్గొనడం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో 17 సెప్టెంబర్ నుండి అక్టోబర్ 16 వరకు నెల రోజుల కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంటింటికీ న్యూట్రీషన్ పైన అవగాహన పెంచాలని చెప్పారు, గ్రామ స్థాయిలో అంగన్వాడీ టీచర్ లు మరియు ఆశలు కలిసి పని చేయాలని చెప్పారు మరియు గ్రామ సభ లో పోషకాహార మాసాన్ని నిర్వహించాలని సంబంధిత అధికారులకు తెలియచేసారు.లోప పోషణ గల చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు, మరియు ఆరోగ్య శిబిరాలను నిర్వహించాలని సంబంధిత అధికారులకు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల, డీఈవో రాజు, డి ఆర్ డి ఓ, డి ఎం అండ్ హెచ్ ఓ చంద్రశేఖర్, డి పి ఆర్ ఓ, పోషణ్ అభియాన్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.



## ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా



నిజాంసాగర్ సెప్టెంబర్ 15 (జనంసాక్షి)ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా మిషన్ భగీరథ నీటి పైపులు పూర్తిగా ధ్వంసం అయిపోయాయి.గత 20 రోజుల నుండి పలు గ్రామాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిచి పోయింది. దీని కారణంగా పలు గ్రామాల్లో నీటి ఎద్దడి ఏర్పడింది. పలు గ్రామాల ప్రజలు ఊరికి సమీపంలోని వ్యవసాయ బోరు మోటార్ల నుండి నీటిని వినియోగించుకుంటున్నారు. మల్లూరు గ్రామంలోని ఓ కాలనీలో నీటి ఎద్దడి ఏర్పడగా పంచాయతీ కార్యదర్శి సంతోష్ స్పందించి గ్రామపంచాయతీ ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. ఆ కాలనీవాసులు మాట్లాడుతూ తమ కాలనీలో సింగిల్ ఫేజ్ మోటార్ చెడిపోయి కొన్ని నెలలు గడుస్తున్నాయని సింగిల్ ఫేస్ మోటార్ ను మరమ్మతులు నిర్వహించి తమ కాలానికి నీటి వసతి కల్పించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## వృద్ధులకు, వితంతువులకు వికలాంగులకు చేయూత పెన్షన్ పెంచాలి



జమ్మికుంట, సెప్టెంబర్ 15 (జనం సాక్షి):తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ 4000 నుండి 6000 పెంచుతామని, అలాగే వృద్ధు లు వితంతువులతో పాటు ఇతర పెన్షన్ దారుల పెన్షన్ 2000 నుండి 4 వేలకు పెంచుతామని హామీ ఇచ్చారని, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టి 22 నెలలు గడిచిన ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచలేదని దీనిపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే స్పందించి ఇచ్చిన మాట ప్రకారం వృద్ధులకు పెన్షన్లు పెంచాలని అలాగే కొత్త వారికి పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం జమ్మికుంట మండలంలోని వికలాంగులు, వితంతువులు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని తహసిల్దార్ కార్యాలయం ముట్టడి చేసి అనంతరం డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్ కు వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని వికలాంగులు వితంతువులు వృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఉత్తమ ఉపాధ్యాయుల సన్మానం



గంభీరావుపేట సెప్టెంబరు 15( జనం సాక్షి ):రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో కేజీ టు పీజీ విద్యాలయంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను సన్మాన కార్యక్రమం సోమవారం రోజు మండల విద్యాధికారి గంగారాం ఆధ్వర్యంలో, ఉత్తమ ఉపాధ్యాయులు సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాసిల్దార్ మారుతి రెడ్డి. ఎంపీడీవో రాజేందర్ విచ్చేసి ఉపాధ్యాయ దినోత్సవం (సెప్టెంబర్ 5న) సందర్భంగా, మండలంలోని 12 మంది ఉత్తమ ఉపాధ్యాయులను వివిధ స్థాయిలలో విశిష్టమైన సేవలను అందించిన ఉపాధ్యాయులను సన్మానించి మెమొంటో అందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మారుతి రెడ్డి మాట్లాడుతూ దేవుని తర్వాత అన్నీ గురువే అని అన్ని రంగాలలో వివిధ స్థానాలలో ఉన్నారంటే దానికి కారణం గురువేనని అన్నారు ప్రతి గురువు ఉత్తమ ఉపాధ్యాయులేనని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ఉపాధ్యాయులు జడ్పీహెచ్ఎస్ బాలుల బాలికల ఉర్దూ మీడియా ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్. మమత దేవయ్య మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో కౌలు రైతు మృతి



గాంధారి, సెప్టెంబర్15 (జనం సాక్షి)

గాంధారి మండలం ముదెల్లి గ్రామానికి చెందిన కర్రోల్ల సాయిలు(57) సం,, అనే వ్యక్తి మృతి, ఎస్ ఐ ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కర్రోళ్ల సాయిలు, అనే రైతు యొక్క పొలంను కౌలుకు తీసుకొని దాంట్లో వరి పంట వేసుకొగా, సోమవారం రోజు అట్టి పొలంలో కలుపుతీయటానికి తన భార్య అయిన లలితతో సహా వెళ్లి, మధ్యాహ్నం సాయిలు, భార్య లలిత ఇంటికి సద్ది కోసం వెళ్లగా, ఆసమయంలో కర్రోల సాయిలు, తాను కవులు చేస్తున్న వరి పొలం కు నీరు పెట్టదానికై మోటర్ దగ్గరికి వెళ్ళగా స్టార్టర్ వద్ద వైరు తేలి ఉండడంతో చేతివేళ్ళకు కరెంట్ షాక్ కొట్టి అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య లలిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనైనది

## ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు అందుకున్న డాక్టర్ బి. రాజగోపాల్ సన్మానం

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 (జనంసాక్షి)** వేములవాడ అర్బన్ మండలం అగ్రహారంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారము విశ్రాంత ప్రిన్సిపల్ డాక్టర్ బి. రాజగోపాల్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఇటీవల హైదరాబాదులో జరిగిన గురుపూజోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి ఉత్తమ పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ గా అవార్డు అందుకున్నా సందర్భంగా డాక్టర్ బి.రాజగోపాల్ దంపతులను ప్రిన్సిపల్,శాఖాధిపతులు, సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు సన్మానించారు.

**భాగ్యనగర్ ప్రభాకర్ స్మారక ప్రతిభ అవార్డుకు నిధులు**

డాక్టర్ బి.రాజగోపాల్ తనకు జరిగిన సన్మానానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ తన దివంగత తండ్రి భాగ్యనగర్ ప్రభాకర్ రిటైర్డ్ ఎంఈఓ జ్ఞాపకార్థం కళాశాలలో భాగ్యనగర్ ప్రభాకర్ స్మారక ప్రతిభ అవార్డు ను ప్రారంభిస్తున్నట్లు




ఆయన తెలిపారు. దీనికోసం రూ 1,52,025 చెక్కును ప్రిన్సిపల్ పి.ప్రభాకరాచారికి అందజేశారు. ఈ మొత్తాన్ని బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేసి ప్రతి సంవత్సరము వచ్చే వడ్డీని రూ 10 వేలకు తగ్గకుండా ప్రతి సంవత్సరం కళాశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థికి స్వాతంత్ర దినోత్సవ రోజున ప్రదానం చేయలన్నారు.

## సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవమైనది : ఎంపీడీవో జయశీల

**బోయిన్ పల్లి సెప్టెంబర్ 15 (జనంసాక్షి)** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులను సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో జయశీల ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఎంతో ఉందని సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరమైందని అన్నారు. మునుముందు విద్యార్థులకు వారి సేవలను అందించి విద్యార్థులకు మంచి భవిష్యత్ అందించాలని ఆకాంక్షించారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపీడీవో జయశీల, ఎంఈఓ శ్రవణ్ కుమార్ తో పాటు



పలువురు వివిధ స్థాయిలలో విశిష్ట సేవలు అందించిన 18 మంది ఉత్తమ ఉపాధ్యాయులను మేమేంటో శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు భూమయ్య, శ్రీనివాస్, ఉషారాణి, రిటైర్డ్ మాజీ ఏం ఈ వో రామరాజు,ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు గసికంటి శ్రీనివాస్, రాములు, ఆనందరావు, జగన్మోహన్, మల్లేశం, ఆయ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.



## పెన్షన్లు మంజూరు చేయాలని ఎంఎస్పి తహశీల్దార్‌కు వినతి

**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 15, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని తహశీల్దార్ కార్యలయాన్ని ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్ ఆధ్వర్యంలో సోమవారం పెన్షన్లు మంజూరు చేయాలని, పెంచాలని తహశీల్దార్ సుజాతకు పెన్షన్ బాధితులు వినతి పత్రం సమర్పించారు. వృద్ధులు, వికలాంగులు, దివ్యాంగులు తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి ఆవరణలో బైఠాయించి ప్రభుత్వం పెన్షన్లు పెంచాలని నినాదాలు చేశారు. వికలాంగుల పెన్షన్ 6 వేలు ఇవ్వాలని, ఇతర పింఛన్లు 4 వేలు ఇవ్వాలని అధికారంలోకి రాకముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అందే శామ్యూల్, పాముల గోపి, రామస్వామి, అందె చంద్రయ్య, మల్లారెడ్డి, నారాయణ, అంజవ్వ, పోశవ్వ, నర్సయ్య, దేవవ్వలు పాల్గొన్నారు.

## చెల్పూర్ లో ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన

- హైదరాబాద్ శంకర్ ఐ హాస్పిటల్ సౌజన్యతో జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటు
- సుమారు 250 మందికి కంటి పరీక్షలు




**హుజురాబాద్, సెప్టెంబర్ 15 ( జనం సాక్షి) :** హైదరాబాద్ శంకర్ ఐ హాస్పిటల్ సౌజన్యతో జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం చెల్పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన లభించింది. గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరంలో సుమారు 250 మందికి పైగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి మాట్లాడుతూ...మానవ శరీరంలో కళ్లు అత్యంత విలువైన భాగాలని, వాటి విషయంలో ఎంతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. చూపు మందగిస్తే ఇతరులపై ఆధారపడాల్సి వస్తుందని, అలాంటి పరిస్థితి రాకుండా ఉండేందుకు ఎప్పటికప్పుడు కంటి సమస్యలు వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించి, తగిన చికిత్స తీసుకోవాలని ఆమె ప్రజలకు హితవు పలికారు. ఈ శిబిరంలో కంటి శుక్లాలు ఉన్నవారిని గుర్తించి, వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించేందుకు హైదరాబాద్ శంకర ఐ హాస్పిటల్‌కు తరలిస్తామని ఆమె తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. గతంలో తమ ఫౌండేషన్ ద్వారా ఆపరేషన్ చేయించుకున్న వారు ఇప్పుడు సంతోషంగా ఉన్నారని, చెల్పూర్ గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారని సరిత వివరించారు. కంటి సమస్యలు ఉన్నవారికి వైద్యులు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. కంటి పరీక్షలు చేయించుకున్న ప్రజలు జయన్న ఫౌండేషన్ మరియు శంకర ఐ హాస్పిటల్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# డిమాండ్‌కు అనుగుణంగా స్లాట్స్ పెంచేలా చూస్తాం

గతంలో తెలంగాణలో ఐదు పాస్ పోర్టు జారీ కేంద్రాలు మంజూరు అయితే అందులో కరీంనగర్ ఒకటని తెలిపారు. ప్రస్తుతం ప్రారంభించిన కార్యాలయంలో హైదరాబాద్ ఆఫీస్ తరహా అన్ని సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. 2022లో అప్పటి కేంద్ర మంత్రిని కలిసి ఈ పాస్పోర్ట్ కార్యాలయం అప్ గ్రేడ్ అయ్యేలా చూశానని అన్నారు. దేశవ్యాప్తంగా గతంలో కేవలం 150 పాస్ పోర్టు జారీ కేంద్రాలు మాత్రమే ఉండగా వీటి సంఖ్య ఇప్పుడు 550 కి చేరిందని తెలిపారు. గతంలో ఎంతో వ్యయ ప్రయాసలతో కూడుకున్న పాస్పోర్టు ప్రక్రియ ఇప్పుడు సులభతరమైన విషయాన్ని గుర్తు చేశారు. కేవలం పది రోజుల్లోనే పాస్పోర్టు జారీ అవుతోందని తత్కాల్లో అయితే రెండు రోజుల్లోనే పొందవచ్చని తెలిపారు. కరీంనగర్ నుండి విదేశాలకు ఎక్కువమంది ఉపాధి ఉద్యోగం విద్య టూరిజం కోసం వెళ్తుంటారని, ఇప్పుడున్న స్లాట్ ను 500 స్లాట్ కు పెంచేలా కేంద్ర అధికారులతో మాట్లాడుతానని తెలిపారు. పాస్పోర్టు జారీ ప్రక్రియ పారదర్శకతలో తెలంగాణ ఐదవ స్థానంలో ఉండడం గొప్ప విషయమని అన్నారు. అందుకు కృషి చేస్తున్న పాస్పోర్టు అధికారులు సిబ్బందికి అభినందనలు తెలిపారు. 2024లో 9 లక్షలా 500 పాస్పోర్టులు



తెలంగాణలో జారీ అయ్యాయని అన్నారు.

రాష్ట్ర రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... 2009-14 లో పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు పాస్ పోర్ట్ కార్యాలయాన్ని తీసుకొచ్చి మున్సిపల్ భవనంలో ప్రారంభించామని అన్నారు. ఇక్కడికి పాస్ పోర్ట్ ఆఫీస్ రావడానికి ఢిల్లీలో ఎంతో ప్రయత్నించానని అన్నారు. ఇప్పుడు పాస్ పోర్ట్ కార్యాలయంలో 250 స్లాట్స్ తో నడుస్తున్నదని, కేంద్ర మంత్రి బండి సంజయ్ చొరవ తో 500 స్లాట్స్ ఇచ్చే మౌలిక సదుపాయాలు ఈ కార్యాలయానికి తీసుకొచ్చారని అన్నారు. అదేవిధంగా ఇప్పుడున్న 250 స్లాట్స్ ను దానిని 500 స్లాట్స్ చేయాలని కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ రీజనల్ పాస్ పోర్ట్ కార్యాలయం ద్వారా త్వరగా పాస్ పోర్ట్ పని పూర్తవుతోందని తెలిపారు. పాస్ పోర్ట్ కార్యాలయానికి స్థల సేకరణ పూర్తి చేసుకొని సొంత భవనం నిర్మించుకోవలసిన అవసరం ఉందన్నారు. పాస్ పోర్ట్ కార్యాలయాన్ని ఆధునీకరించిన కేంద్ర మంత్రి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, పాస్పోర్ట్ ఆఫీసర్ స్నేహజ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా హిందీ భాషా దినోత్సవ వేడుకలు..

**గంభీరావుపేట సెప్టెంబర్ 15 (జనంసాక్షి):**
గంభీరావుపేట మండలంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దమ్మన్నపేట యందు హిందీ భాష దినోత్సవం సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు, ఇందులో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింతపల్లి వెంకటేశ్వరరావు తెలియజేశారు ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయురాలు జడల విజయ ని ఘనంగా సన్మానించడం జరిగింది అదేవిధంగా హిందీ భాష పై క్విజ్ మరియు చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు, ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు బోయన్న గారి నారాయణ తాడూరు సంపత్ కుమార్ మారేపల్లి రాజు గుడి కాడి కొమురయ్య అజ్మీర కవిత శనిగరం నారాయణ జడల విజయశ్రీ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు,



## సీనియర్ జర్నలిస్టు నారాయణను పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన మెట్ పల్లి ప్రెస్ క్లబ్

### టీయూడబ్ల్యూజే (ఐజేయు) మెట్ పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా సభ్యులు

**మెట్ పల్లి, సెప్టెంబర్ 15,(జనం సాక్షి)**
కోరుట్ల సూర్య రిపోర్టర్ సీనియర్ జర్నలిస్ట్ గోరుమంతల నారాయణను సోమవారం పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించిన టియూ డబ్ల్యూజే (ఐజేయు) మెట్ పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా సభ్యులు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్ లు మాట్లాడుతూ. కోరుట్ల సూర్య రిపోర్టర్ గోరుమంతల నారాయణ గత రెండు నెలల క్రితం అనారోగ్యానికి గురికాగా ఆయనకు డాక్టర్ లు సర్జరీ చేసి ఒక కాలు తొలగించారన్నారు. విషయం తెలుసుకున్న మెట్ పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులం ఆయన కలసి ఆయనకు జరిగిన సర్జరీ గురించి తెలుసుకొని ఆర్థిక సహాయాన్ని అందించమన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులతోపాటు ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు మాసుల ప్రవీణ్, గౌరవ సలహాదారు దాసం కిషన్, ఉపాధ్యక్షులు జంగం విజయ్, సాజిద్ పాష, ఆగ సురేష్, కుర్ర రాజేందర్, మహేందర్ తదితరులు న్నారు.

## ఆర్థిక సాయం అందజేత

### చేయి చేయి కలిపి ఆర్థిక సాయం

### స్నేహితం' సమాజ హితం



**గాంధారి సెప్టెంబర్ 15,(జనం సాక్షి)**
మండల చెందిన పూర్వ విద్యార్థులు 1996-97బ్యాచ్ విద్యార్థులు తమ 25వ వార్శికోత్సవానికి తమ మిత్రుల కుటుంబంతో కలిసి తమ తోటి మిత్రుల ఆర్థిక స్థితిగతులను నిరంతరం తెలుసుకుంటూ వారి పిల్లలకు అయ్యే ఖర్చులు భరించడం, అకస్మాత్తుగా ఎవరైన మరనీస్తే వారికి తక్షణమే వారి శక్తి మేర ధన, ఆర్థిక సహాయం చేయడంలాంటి కార్యక్రమాలు చేస్తూ గాంధారి మండలంలో యువతకు అనేక సందర్భాల్లో ఆదర్శంగా ఉన్నారు. గాంధారి మండల కేంద్రానికి చెందిన మిత్రుడు పత్తి వెంకట్, అనారోగ్యంతో మృతి చెందాడు. పూర్వ విద్యార్థులు1996-97 బ్యాచ్ 25వేల నగదు అందజేత, దినకర్మ సందర్భంగా వారి కుటుంబానికి మరొక 25వేలు నగదు అందజేశారు. మిత్రులు ఆర్థిక సహాయంగా వారి కుటుంబ సభ్యులకు ఆదివారం రోజున వృత్తి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.మానవ జీవితం లో బాల్యం అవేది ఒక గొప్ప మధురానుభూతి ఆ సమయంలో దొరికిన స్నేహం కాని స్నేహితులు కాని అనుబంధం అనేది కలకాలం ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, మిత్రులు మాజీ సర్పంచ్ సంజీవ్, బాల కిషన్, నరేష్ గౌడ్, రాజు, శివ, నగేష్, రమేష్, రవి, విష్ణువర్ధన్, బాలకృష్ణ గౌడ్, రాజేందర్, ముస్తఫా,విష్ణు, ప్రకాష్, శివకుమార్, సంతోష్ రెడ్డి, దేవి సింగ్, శ్రీను, వెంకట్, విద్యార్థులు విద్యార్థినీలు, కూడా తమ వంతు సహాయం చేశారు. మేము సైతం ఉన్నామంటూ మరొకసారి తెలియజేశారు.

## అంగన్వాడి కేంద్రంలో పారిశుద్ధ్య లోపం



**కమ్మర్పల్లి 15 సెప్టెంబర్ (జనంసాక్షి)**
మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో గల అంగన్వాడి కేంద్రంలో పారిశుద్ధ్యం లోపించింది.అంగన్వాడి కేంద్రం ఆవరణలో మొత్తం గడ్డి ఏపుగా పెరిగింది. వర్షం నీళ్లు చేరి అంగన్వాడి కేంద్రానికి వచ్చు పిల్లలకు బాలింతలకు పారిశుద్ధ్య లోపం వలన సీజనల్ అంటు వ్యాధులు మలేరియా డెంగ్యూ వ్యాధులు సోకే ప్రమాదం ఉంది. స్థానిక అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ విధుల్లో లేదు.కేంద్రంలో పిల్లలు లేరు. విధుల్లో అంగన్వాడి టీచర్ హాజరు కాలేదని అంగన్వాడి కేంద్రంలోని ఆయాను అడగగా టీచర్ ఇప్పుడే నిజామాబాద్ మీటింగ్ కు వెళ్లారని తెలిపింది.

**వివరణ**

**మండలం సూపర్వైజర్ గంగా హంస**
అంగన్వాడీ కేంద్రంలో టీచర్ విధుల్లో లేకపోవడంతో కమ్మర్ పల్లి మండలం అంగన్వాడి సూపర్వైజర్ గంగా హంస ను చరవాణి ద్వారా వివరణ కోరగా ప్రభుత్వానికి అంగన్వాడీ టీచర్స్ వారి డిమాండ్స్ కొరకు ధర్నాలో పాల్గొనడానికి వెళ్లిందని తెలిపారు.గత నెల రోజుల క్రితం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించగా కేంద్రానికి సంబంధించిన సెంటర్ రిజిస్ట్రేషన్ బోర్డ్ మరియు పారిశుధ్య లోపం తదితర సంబంధిత సమస్యలను గుర్తించామని వాటి సమస్యల పరిష్కారానికై సిడిపిఓ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు.

**సిడిపిఓ స్వర్ణలత వివరణ**
సిడిపిఓ స్వర్ణలతను చరవాణిలో సంప్రదించగా అంగన్వాడి కేంద్రం టీచర్లకు ధర్నాలో పాల్గొనడానికి పర్మిషన్ గురించి అడగగా తాను పర్మిషన్ ఇచ్చినట్లు తెలిపారు.అంగన్వాడీ టీచర్ల వారి డిమాండ్స్ నెరవేరడానికి ధర్నాకు వెళ్లినట్లు తెలిపారు.

## కలెక్టర్‌కు జీపీ కార్మికులు వినతి



**శంకరపట్నం సెప్టెంబర్ 15 (జనంసాక్షి):**
కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామపంచాయతీ అదనపు కార్మికులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము కేశవపట్నం గ్రామపంచాయతీ లో 2018నుండి అదనంగా తీసుకోబడిన కార్మికులుగా బండారి కొమురయ్య, గొలిపెల్లి శ్రీధర్ ట్రాక్టర్ డ్రైవర్లు, మేకల రమేష్ ఎలక్ట్రీషియన్, ఎలుకపెల్లి రాములు, మేకల లక్ష్మణ్ లు సఫాయిలుగా విధులు నిర్వహిస్తున్నామని అయితే గత ఫిబ్రవరి నుండి తమకు జీతాలు అందడం లేదని సుమారు సంవత్సరకాలంగా బ్రతుకు బండిని లాగించడం ఇబ్బందిగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత శుక్రవారం జీతాల విషయంలో ఎంపీడీవోకి విన్నవించడానికి కార్యాలయానికి వెళితే గెంటి వేయించాడని, కేసు పెడతానని హెచ్చరించారని వాపోయారు. 'ఊరికి చేసిన సేవ కాటికి చేసిన సేవలా' మారుతుందని తమ గోడు వెల్లబోశారు. అంతేకాకుండా నియమ నిబంధనలతో నిమిత్తం లేకుండా ఊరి మీద చాకిరీనంత చేయిస్తున్నారు. అడిగితే మీ నియామకాలకు మీ దగ్గర ధ్రువపత్రాలు ఉన్నాయా? అని అధికారులు నిలదీస్తూ మా చేత వెట్టి చాకిరి చేయించుకుని, జీతాలు కూడా సరిగా ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని కార్మికులు వాపోయారు. ఎలాగైనా జిల్లా కలెక్టర్ స్పందించి తమకు జీతాలను ఇప్పించి తమ నియామకాలను క్రమబద్ధీకరించాలని కోరుతున్నారు.

## 17 తారీకున జరగబోయే విద్యుత్ సమస్యలు

### పరిష్కారం చేసుకోండి.. ఏ ఈ



**గంభీరావుపేట సెప్టెంబర్ 15 (జనంసాక్షి):**
గంభీరావుపేట మండలంలోని ఈనెల 17వ తారీఖున జరగబోయే విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు మండల కేంద్రంలోని షాది ఖానా లో గంభీరావుపేట సబ్ డివిజన్ పరిధిలో వున్న గంభీరావుపేట, ముస్తాబద్, వీర్నపల్లి మరియు ఎల్లారెడ్డిపేట మండలం లకు చెందిన సిరిసిల్ల విద్యుత్ సహకార సంస్థ విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక, ను యేర్పాటు చేస్తున్నట్లు సెస్ మేనేజింగ్ డైరెక్టర్ బిక్షపతి తెలిపారు. ఇట్టి అవకాశాన్ని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కు పైన తెలిపిన మండలంలోని విద్యుత్ వినియోగదారులు హాజరు అయ్యి వారి వారి సమస్యలను పరిష్కరించేందుకు అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.వేదిక లో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిజమాబాద్, ఛైర్ పర్సన్ హాజరు ముఖ్యఅతిథిగా అవుతారని తెలిపారు.

## వికలాంగులకు 6000 పింఛన్ పెంచాలి

నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్ 15 జనం సాక్షి...
వికలాంగులకు 6000 పింఛన్ పెంచాలని,వృద్ధులు, వితంతువులు,ఒంటరి మహిళలునేత,గీత,బీడీ కార్మికులతో పాటు ఇతర పెంచిందారులకు 4000 పెంచును పెంచాలని,ఇప్పటికే నూతన పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్నవారికి పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నాగిరెడ్డిపేట్ తాసిల్దార్ శ్రీనివాసరావుకు వినతి పత్రాన్ని అందజేశారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ 4000 నుండి 6000 పెంచుతామని హామీ ఇచ్చారన్నారు.ఎన్నికలు మేనిఫెస్టిలో కూడా వాగ్దానం చేశారని,అలాగే వృద్ధులు వితంతువులతో పాటు ఇతర పెన్షన్దారులకు పెన్షన్లు 2000 నుండి 4000 పెంచుతామని చెప్పడం జరిగిందని,రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టి 22 నెలలు గడిచిందని ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచలేదని ఇది ఘోరమైన మోసమని,పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం వికలాంగులకు 6000 రూపాయల పింఛన్లు వృద్ధులు వితంతువులతో పాటు ఇతర పెన్షన్దారులకు 4000 పూర్తిస్థాయి వైకల్యం కలిగిన వారికి 15000 పింఛను ఇస్తున్నారన్నారనీ కోరుకుంటూ వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపేట్ మండల ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు తోట సాయిలు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల సర్వే మళ్ళీ చేయాలి

## జిల్లా కలెక్టర్ వినతిపత్రం అందజేసిన పోతారం, అడవిశ్రీరాంపూర్ గ్రామస్తులు



**ముత్తారం సెప్టెంబర్ 15(జనంసాక్షి)**

ముత్తారం మండలం పోతారం, అడవిశ్రీరాంపూర్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు అవగతవకలు జరిగాయని గ్రామలలో ఇండ్ల మంజూరు కోసం మళ్ళీ సర్వే చేసి సరైన లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేయాలని సోమవారం ప్రజవాణి జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సరైన ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయకుండా ఇతరలకు చేసారని అన్నారు.అంతేకాకుండా గ్రామాలలో పంచాయతీ అధికారుల జరుగుతుందాని ఉన్నత స్థాయిలో ఉన్న అధికారులు కూడా నిరుపేదలను పట్టించుకోవడం లేదన్నారు. ప్రజావాణిలో కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వడంతో అయన సానుకూలంగా స్పందించి వెంటనే అధికారులపైన చర్యలు తీసుకుంటామని తెలిపారని అన్నారు.ఈ కార్యక్రమంలో మంథని డివిజన్ దళిత నాయకుడు ఊట్ల శ్రీనివాస్, తోపాటు వివిధ గ్రామల ప్రజలు ఉన్నారు.

# పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలి



**చొప్పదండి, సెప్టెంబర్ 15 (జనం సాక్షి):** చాలా రోజులుగా ఉన్న పెండింగ్ కేసులను వెంటనే పరిష్కరించాలని కరీంనగర్ సిపి గౌస్ అలాం సూచించారు చొప్పదండి పోలీస్ స్టేషన్ సీఐ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ తనిఖీలో ఆయన కార్యాలయంలోని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అండర్ ట్రయల్ కేసుల రికార్డులు, కమిషనరేట్ కంప్లైంట్ సెల్ (%జజజ%) ద్వారా అందిన ఫిర్యాదుల రిజిస్టర్, నెలవారీ క్రైమ్ రిపోర్టు రిజిస్టర్‌లను సీపీ సమీక్షించారు. ఈ సందర్భంగా, పెండింగ్‌లో ఉన్న కేసులపై చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్‌ను అడిగి తెలుసుకున్నారు. కేసుల పెండింగ్‌కు గల కారణాలను విచారించి, వాటిని త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.రికార్డుల నిర్వహణలో మరింత శ్రద్ధ వహించాలని, అన్ని రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సీపీ సూచించారు.

# పవర్ డిప్లమా ఇంజనీర్ ఉపాధ్యక్షులుగా అడిచెర్ల శ్రీనివాస్



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 15 (జనం సాక్షి):** తెలంగాణ పవర్ డిప్లమా అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా పెద్దపల్లి ఎస్ పి ఎం అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ అడి చెర్ల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ వ్యాప్తంగా జరిగిన ఇంజనీర్స్ అసోసియేషన్ సమావేశంలో ఎన్నికైన శ్రీనివాస్ మాట్లాడుతూ, ఇంజనీర్ల సమస్యల పరిష్కార సాధనలో ముందుంటానని రాష్ట్ర కమిటీతో కలిసి పనిచేస్తూ రానున్న రోజుల్లో సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. ఆడిచర్లశ్రీనివాస్ ఎన్నిక పట్ల పెద్దపల్లి అసిస్టెంట్ డివిజన్ లోని ఉద్యోగులు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.

# తాసిల్దార్ కార్యాలయం ముట్టడి

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్మెట రాజు



**ముస్తాబాద్ సెప్టెంబర్ 15 (జనంసాక్షి):**
ముస్తాబాద్ మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడి కార్యక్రమం భాగంగా ఈ సందర్భంగా కొమ్మె రాజు తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే వికలాంగుల పెన్షన్లు పెంచుతామని ఎన్నికల హామీ ఇవ్వడం జరిగింది. రెండు సంవత్సరాల కాలం పూర్తయిన కూడా వికలాంగులు గాని వితంతులు గాని ఎవరు కూడా ముఖ్యమంత్రికి గుర్తు రావడంలేదు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు తాసిల్దార్ కార్యాలయాలను ముట్ట డించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికలాంగుల జిల్లా నాయకురాలు సడుమల శోభారాణి, పొన్నగంటి బాల నర్స్ చారి, కట్కూరి పోచయ్య పడిగే వెంకట్ బండారి రమేష్ గందెరాని సంజీవరెడ్డి, వికలాంగులు వితంతువులు బీడీ పింఛన్దారులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ విప్పు అది శ్రీనివాస్ ఆదేశాల మేరకు పెళ్ళివాని కుంట పరిశీలించిన అధికారులు..

**కోరుట్ల సెప్టెంబర్15( జనంసాక్షి):**
కథలపూర్ మండల దుంపేట గ్రామంలో వేములవాడ సశనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అదేశాలమేరకు ఇరిగేషన్ డి ఈ ప్రశాంత్ కుమార్ పెళ్ళివాని కుంట పరిశీలించారు. మొన్నటి రోజున కథలపురం మండలం దుంపేట పెగ్గర్ల రైతులు వరద కలువ నుండి పెళ్ళివాని కుంట కు పైప్ లైన్ వేసి మోటార్లు పెట్టి నీళ్లు నింపినట్లైతే దుంపట గ్రామనికి సాగు నీరు త్రాగు నీరు ఇబ్బందులు తొలుగుతాహోయని వేములవాడ సశనసభ్యులు పెద్దలు ఆది శ్రీనివాస్ గారికి వినతి పత్రం ఇవ్వగా డి ఈ ప్రశాంత్ కుమార్ పంపించి సర్వే చేయించారు డి ఈ లెవల్స్ చూసి ఇష్టుమెంట్ నివేశిక పంపిస్తా అన్నారు. పెగ్గర్ల గ్రమంలో కల్వర్టు చెరువు మత్తడి పరిశీలించారు. ఈ డి వెంట నవీన్ రాజు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాయితి నాగరాజు మొయినోద్దీన్ రైతులు తీగల రాజారెడ్డి యేలేటి రమేష్ రెడ్డి తీగల నరేష్ రెడ్డి తీగల రవి పలేపు రంగారెడ్డి పుంద్ర లవన్ రెడ్డి మార్గం శ్రీనివాస్ లశెట్టి గణేష్ పాటుకురి సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ బిటీ రోడ్డు వెంట ఉన్న చెట్ల నరికివేత పై కలెక్టర్ కు ఫిర్యాదు



**జగిత్యాల బ్యూరో ,సెప్టెంబర్ 15 (జనంసాక్షి):**
మేడిపల్లి మండలంలోని పోరుమల్ల గ్రామంలో ఇటీవల చెట్ల నరికివేత పై జరిగిన సంఘటన గురించి జగిత్యాల జిల్లా కలెక్టరేట్లోని ప్రజావాణి కార్యక్రమంలో పోరుమల్ల గ్రామానికి చెందిన మాదం మహేష్ వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు నేరుగా అందజేశారు. ప్రభుత్వ పాఠశాల జడ్పీహెచ్ఎస్ ముందర ఉన్న పంచాయతీరాజ్ శాఖ బీటి రోడ్డు పోరుమల్ల గ్రామం నుంచి జగిత్యాల వెళ్లే రోడ్డు మార్గంలో 20 కి పైగా చెట్లను కోతులు, పక్షులు, పాముల బెడద ఉందనే సాకుతో రంపపూ వేటు తో చెట్లను నరికి లోడ్ చేసుకొని సొమ్ము చేసుకున్నారని రోడ్డు వెంబడి ప్రయాణించే, ఐకెపి కేంద్రానికి వచ్చే రైతులకు, వాహనదారులకు, గ్రామ ప్రజలకు నీడ లేకుండా చేస్తున్నారని ఇట్టి విషయంపై గ్రామ ప్రజలకు గాని, గ్రామ సభలు గానీ నిర్వహించకుండా ప్రజలకు తెలపకుండా చెట్లను నరికి వేయడం జరిగిందని,నరికి వేయడం కూడా అభివృద్ధి అంటూ మార్కెట్ కమిటీ చైర్మన్ కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నాడని ప్రజావాణి ఆర్జీ లో తెలిపారు. పల్లె ప్రకృతి వనం ప్రక్కన ఉన్న చెట్లను అయినా కాపాడాలని, ఇట్టి సంఘటనకు కారణమైన మార్కెట్ కమిటీ చైర్మన్, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని మాదం మహేష్ జిల్లా కలెక్టర్ ను కోరారు.


Village PORMALLA
Mandal MEDIPALLE
Grievance Subject Requests
Tahsildar Medipalli

# గ్రామాల్లో పడకేసిన పాలన..!

## గ్రామ సందర్శన కార్యక్రమంలో బిజెపి నాయకుల విమర్శ



**మంథని, (జనంసాక్షి) :**
బిజెపి పార్టీ, మంథని బిజెపి ఇన్చార్జ్ పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని రొంపికుంట గ్రామాన్ని మండల పార్టీ అధ్యక్షులు కొయ్యడ సతీష్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు సందర్శించారు. రొంపికుంట గ్రామాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పైలట్ ప్రాతిపదికన ఎంపిక చేయడం జరిగింది ఇక్కడ ఇందిరమ్మ ఇల్లు కట్టుకున్న వారికి సరిగా బిల్లు రావడం లేదని ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. అలాగే ప్రభుత్వ పాఠశాలను, గ్రామంలో కొన్ని పలు వీధులను వారు సందర్శించి, సమస్యలను తెలుసుకున్నారు. ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలలో టాయిలెట్స్ ఉన్న వాటికి డోర్లు లేకపోవడం, హై స్కూల్లో ఎక్కువగా పిల్లలు ఉండటం వల్ల ఇక్కడ టీచర్ ని డిప్యూటేషన్ పై వేరే పాఠశాలకు పంపించడం వల్ల ఇక్కడ టీచర్లు కొరత ఏర్పడిందని అన్నారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు ప్రభుత్వం నెలలు తరబడి బిల్లులు చెల్లించక పోవడంవల్ల వంట చేసేవారికి ఇబ్బంది కలుగుతున్నదన్నారు. గ్రామంలో సానిటైజేషన్, మురికి కాలువలు క్లీన్ చేయకపోవడం వల్ల ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారని పేర్కొన్నారు. అలాగే పలు వీధి దీపాలు వెలగడం లేదన్నారు. స్థానిక సంస్థలు ఎలక్షన్లు ఈ కాంగ్రెస్ ప్రభుత్వ పెట్టక పోవడం వల్ల గ్రామాల్లో సమస్యలు పేరుకుపోతున్నాయి. గ్రామపంచాయతీలకు ఇన్చార్జిలు, అధికారులు ఆయా గ్రామ పంచాయతీలను పట్టించుకోని వారికున్న సమస్యలను పరిష్కరించాలని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు కొయ్యడ సతీష్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కొయ్యడ సతీష్, పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము, బిజెపి రాష్ట్ర నాయకులు దండే లక్ష్మీనారాయణ, మల్లారపు అరుణ్ కుమార్, పడాల కనకయ్య, పెద్దపల్లి శ్యాంసుందర్, గట్టు శ్రీనివాస్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో క్రీడలు

## నర్రా శ్రీనివాస రెడ్డి, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 15 (జనంసాక్షి)**
స్కూల్ గేమ్స్ పెరిడేషన్ రాజన్న సిరిసిల్ల అండర్ 14 మరియు అండర్ 17 బాల బాలికలకు అథ్లెటిక్స్ లో జంపింగ్ త్రోహింగ్ ఈవెంట్స్ నిర్వహిస్తున్నట్లు ఎస్ జి ఎఫ్ కార్యదర్శి నర్రా శ్రీనివాస రెడ్డి సోమవారం ఒక ప్రకటనలు తెలిపారు. 16వ తేదీన వాలీబాల్, 17వ తేదీన జంపింగ్ త్రోయింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రీడలు మినీ స్టేడియంలో నిర్వహించడం జరుగుతుందనిప్రకటనలో పేర్కొన్నారు.

# వాస్తవ లాభాలు ప్రకటించి 35 శాతం వాటా వెంటనే కార్మికులకు చెల్లించాలి

## సీఐటీయూ ఆర్జీ-2 జీఎం కార్యాలయం ముందు ధర్నా



**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :** వాస్తవ లాభాలు ప్రకటించి 35 శాతం వాటా వెంటనే కార్మికులకు చెల్లించాలని సీఐటీయూ ఆర్జీ-2 జీఎం కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్జీ-2 డివిజన్ బ్రాంచి కార్యదర్శి కుంట ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... సంస్థ ఆర్జించిన వాస్తవ లాభాలను ప్రకటించి వెంటనే కార్మికులకు 35శాతం వాటా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే సొంతిల్లు అమలు చేయాలని, పెర్క్ పై ఇన్కమ్ టాక్స్ రియింబర్స్మెంట్ వెంటనే కార్మికులకు చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన బకాయిలు 42 వేల కోట్ల రూపాయలు యాజమాన్యానికి తిరిగి చెల్లించాలని, ఈపి ఆపరేటర్స్, తదితర కార్మికుల పెండింగ్లో ఉన్న ప్రమోషన్లను వెంటనే బ్యాక్డేట్తో ఇవ్వాలని, ప్రతినెల మెడికల్ బోర్డు నిర్వహించి గతంలో మాదిరిగా మెడికల్ ఇన్వాలీడేషన్ చేపట్టాలని, మారుపేరుల సమస్య పరిష్కరించాలని, 2016-17 జేఎంఈటిలకు ఖాళీలతో సంబంధం లేకుండా ఓవర్ మెన్ ప్రమోషన్ ఇవ్వాలని, నోటిఫికేషన్ ఇచ్చిన క్లరికల్ టెస్ట్ వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఆనంతరం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డీవైపీఎం వంశీధర్కు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో నాయకులు బానోత్ వినయ్, సోమారపు వెంకన్న, సంపత్, బీస రాంప్రసాద్, భూమయ్య, లక్ష్మీరాజం, సాంబరావు, శ్రీహరి, సురేష్, సారంగం, వినేష్, శ్రావణ్, శివకుమార్, రాజేందర్, మురళీకృష్ణ, తిరుపతి, రాకేష్, ఆంజనేయులు, సతీష్ భానోత్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వేశ్వరయ్య 164వ జయంతి వేడుకలు



**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 15 (జనంసాక్షి) :** ఆర్జీ-2 ఏరియా ఇంజనీర్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం జీఎం కాన్ఫరెన్స్ హాల్ నందు ఎస్ఓటుజీఎం ముఖ్య అతిథిగా పాల్గొని విశ్వేరయ్య చిత్రపటానికి పూలమాల వేసి మాట్లాడారు. మన భారత దేశం గర్వించే సివిల్ ఇంజినీర్ మన తెలుగు వాడైన మోక్షగుండం విశ్వేశ్వరయ్య 15.09.1861లో జన్మించారని తెలిపారు. తన క్రమశిక్షణ, నిబద్ధత, మేధస్సుతో ఎన్నో ఇంజనీరింగ్ అద్భుతాలు సృష్టించి చరిత్రలో నిలిచిపోయారని, ఆయన సేవలు ఎక్కువగా మైసూర్ రాష్ట్రానికి అందించినా తెలుగునాట కూడ ఎన్నోగొప్ప ప్రతిష్టాత్మకమైన ఇంజనీరింగ్ నిర్మాణాలకు తన సహాయాన్ని అందించారని, ప్రఖ్యాత నౌకాయాన కేంద్రం విశాఖపట్టణం నిర్మాణంలో ఆయన కృషి ఎనలేనిదని, నేటి ప్రతి యువ ఇంజనీర్లు విశ్వేశ్వరయ్య జీవన ప్రస్థానాన్ని స్ఫూర్తిని పొంది కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వహిస్తూ, కొత్త ఆవిష్కరణలను సమాజానికి అందించాలని సూచించారు. ఆనంతరం ఏరియా ఇంజనీర్ సుజన్మెహ్రా, సివిల్ సూపర్వైజర్ రాధాకృష్ణను పూలమాల,, శాలువాలతో తోటి అధికారులు సన్మానించారు. ఈ కార్యక్రమములో ఏరియాస్టేఫ్ అధికారి సంతోష్ కుమార్, పీఓ ఉదయ్ హరిజన్, డీజీఎంలు అరవింద్ రావు, వెంకటరాంరెడ్డి, మురళీకృష్ణ, సురేష్బాబు, ప్రతాపగిరి రాజు, జే. సునీత, అశ్వనీ పాల్గొన్నారు.



# ఫోటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 15, (జనంసాక్షి) : రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చేతుల మీదుగా సెప్టెంబర్ నెల 19,20,21 తేదిలలో తెలంగాణ రాష్ట్ర ఫోటో, వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్లో జరుగు ఫోటో ట్రేడ్ ఎక్స్ పో ఎగ్జిబిషన్ వివరాల పోస్టర్ను సోమవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, ఎల్లారెడ్డిపేట మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం సభ్యులు ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర ఫోటో, వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం కార్యదర్శి ముత్యాల ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షులు ఎండి అజీముద్దీన్ మాట్లాడుతూ ఫోటో ట్రేడ్ ఎక్స్పో గ్రామీణ ప్రాంత ఫోటో, వీడియో గ్రాఫర్స్ కొరకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి కొత్త కొత్త కెమెరాలు టెక్నాలజీలు ఎఐ టెక్నాలజీ మొదలగు అంశాలను నేర్చుకోవడానికి వీలుంటిందన్నారు. మిక్సింగ్ యూనిట్స్, ఆల్బమ్, డిజైనర్స్, ట్యాబ్ ప్రింటర్స్కు కూడ కొత్త కొత్త పరికరాలు అందుబాటులో ఉంటాయని అన్నారు. గ్రామీణ ప్రాంత, పట్టణ ప్రాంత ఫోటో వీడియో గ్రాఫర్స్ ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం కార్యదర్శి ముత్యాల ప్రభాకర్ రెడ్డి, అధ్యక్షులు మహ్మద్ అజీముద్దీన్, ప్రధాన కార్యదర్శి పెంజర్ల తిరుపతి యాదవ్, మహ్మద్ షాదుల్, ఉపాధ్యక్షులు మారోజు కుబేర స్వామి, షాడా శేఖర్ రెడ్డి, మారోజు నరసింహా చారి, బసవపురం కృష్ణ, వేముల శ్రీధర్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# భీమేశ్వరాలయంలో అభివృద్ధి పనులను పరిశీలించిన ఆలయ ఈవో

**వేములవాడ, సెప్టెంబర్ 15 (జనంసాక్షి):** శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం, వేములవాడ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న తరుణంలో, భక్తులకు అనుబంధ ఆలయమైన భీమేశ్వరాలయంలో దర్శన సౌకర్యం కల్పించాలనే సంకల్పంతో చేపట్టిన అభివృద్ధి పనులను సోమవారం రోజు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎల్. రమాదేవి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా భీమేశ్వరాలయం, విఐపి రోడ్డు, భీమేశ్వర సదన్, శంకర మఠం, వేదపాఠశాల వంటి పలు ప్రదేశాలను సందర్శించి జరుగుతున్న పనుల పురోగతిని సమీక్షించారు. వీరి వెంట ఆలయ ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది , ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# వెలిచాలలో కొనసాగుతున్న ఎస్ఎస్ఎస్ క్యాంప్



**రామడుగు(జనంసాక్షి):** వెలిచాల గ్రామములో ఎన్ఎస్ఎస్ కార్యక్రమం కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఐదో రోజు గ్రామంలోని లక్ష్మీనరసింహ స్వామి దేవాలయములో 50 మంది విద్యార్థులు పాల్గొని చెట్లు నాటారు. అలాగే విద్యార్థుల శిబిరానికి ముఖ్య అతిథులుగా సివిల్ హాస్పిటల్ అనస్తీసిస్ట్ డాక్టర్ గంగాధర్, ఎస్బీఐ, ఎఫ్ఎల్సీ కౌన్సెల్లర్ ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు చదువుతో పాటు సమాజ సేవ దేశానికి చాలా అవసరమని చెప్పారు అలాగే విద్యార్థులు తాము అనుకున్న లక్ష్యాలను పట్టుదలతో సాధించాలని సూచించారు మరియు విద్యార్థులకు ఆరోగ్యానికి సంబంధించి కొన్ని సూచనలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆర్గనైజర్ డాక్టర్ ప్రవంతి,అనిల్,శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థి రాష్ట్రస్థాయికి ఎంపిక




**వేములవాడ (జనంసాక్షి):** జిల్లా స్థాయి సైన్స్ సెమినార్ లో వేములవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన జె.వికాస్ రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారత్నం తెలిపారు. జిల్లా స్థాయి సైన్స్ సెమినార్ పోటీలను సోమవారం సిరిసిల్ల జెడ్పిహెచ్ఎస్ వెంకంపేటలో నిర్వహించారు. 'క్వాంటం ఏజ్ బిగిన్స్ పొటెన్షియల్ అండ్ చాలెంజెస్' టాపిక్ పై ప్రభుత్వ పాఠశాల విద్యార్థి వికాస్ వివరణతో పాటుగా, క్వశ్చన్, ఆన్సర్ సెషన్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థినిని ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# జన్మదినం సందర్భంగా విద్యార్థులకు టై, బెల్టు, ఐడెంటి కార్డులు పంపిణీ



**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 15, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని గొల్లపల్లి గ్రామంలో గల అంబేద్కర్ నగర్లోన ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులకు యూత్ నాయకుడు అంబటి విజయ్ జన్మదిన సందర్భంగా సోమవారం ఎల్లారెడ్డిపేట మండల గ్రామ యూత్ నాయకులు చందనం శివనామ కృష్ణ ఆధ్వర్యంలో గొల్లపల్లి గ్రామంలోని ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులకు టై, బెల్టు, ఐడెంటిటీ కార్డులు పంపిణీ చేశారు. శివరామ కృష్ణ మాట్లాడుతూ మాజీ మంత్రి సిరిసిల్ల నియోజకవర్గ శాసన సభ్యులు కేటీఆర్ ప్రవేశపెట్టిన గిఫ్ట్ స్మైల్ అనే కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకొని అంబటి విజయ్ విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడం సంతోషకరం అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు చందనం శివరామ కృష్ణ, అందె సురేష్, అరుణ్, మనోజ్, అంబేద్కర్ చైతన్య సంఘం అధ్యక్షులు అందె బాబు, ప్రశాంత్, దేవచంద్రం, ఈశ్వర్, సత్యనారాయణ, ప్రణయ్లు పాల్గొన్నారు.